




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 278 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 14 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 278 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 14 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



పెన్ పవర్ డెస్క్: ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్త పరిస్థితులపై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడులకు సంబంధించి తనకు ముందస్తు సమాచారం ఉందని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల్లో రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హుస్సేన్ సలామీతో సహా అనేక మంది మరణించారని చెప్పారు. ఇకనైనా ఇరాన్ తిరిగి అణు ఒప్పందంపై చర్చలకు వస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన

వివరాలు 2లో..

## లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెల్లగా ఒక్కో పథకం అమలును కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్కూళ్లు తెరుచుకున్న వేళ అర్హులైన పిల్లల తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం డబ్బు జూన్ 25 నాటికి అర్హుల ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. తాను గత ప్రభుత్వంతో పోల్చితే ఏ స్కీములోనూ

వివరాలు 2లో..

# పేర్ని నాని పాపం పండింది..

# అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ




పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

**అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!**

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు.

సీఆర్జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

**బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా**

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

**అసెంబ్లీలో నిలదీస్తా**

"నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా," అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు

వివరాలు 2లో..

## సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ
- సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

వివరాలు 2లో..

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది.తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది.

వివరాలు 2లో..

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

- ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట
- కొమ్మినేని అరెస్ట్ అక్రమమని తేల్చిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆయన్ను వెంటనే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ
- విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని కోర్టు స్పష్టీకరణ
- సుప్రీం తీర్పుపై వైసీపీ నేత రోజా హర్షం, రాజకీయ విమర్శలు
- నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం వంటి తీర్పని రోజా వ్యాఖ్య

వివరాలు 2లో..




## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం



- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం
- ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం
- విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి

వివరాలు 2లో..

## ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్


- ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి
- ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం
- ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు
- తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

**'ఆపరేషన్ రైజింగ్ లయన్' వివరాలు**

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్

వివరాలు 2లో..



## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు..

### థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో అత్యవసర ల్యాండింగ్
- విమానంలో 156 మంది ప్రయాణికులు సురక్షితం
- బాంబు బెదిరింపు నోటు లభ్యం, దర్యాప్తు కొనసాగింపు
- విమానంలో పేలుడు పదార్థాలు లేవని ప్రాథమిక నిర్ధారణ




పెన్ పవర్ డెస్క్:థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఈరోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే ఫుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. ఫుకెట్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆయుష్షు మూలం మనసులోనే

దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరకలేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

**ఆయుర్దాయానికి దన్ను ఇలా..**

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

### భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముంముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, ముంముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మొదటి పేజీ తరువాయి

చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఊరట లభించింది. ఆయన అరెస్ట్‌ను అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని గారి అరెస్ట్‌ను అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది.విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధ్రువీకరించారు.

ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు.ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- మొదటి పేజీ తరువాయి

కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా కొమ్మినేని తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు.

ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

# మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

- మొదటి పేజీ తరువాయి

దాడుల్లో అమెరికా పాల్గొనలేదని క్లారిటీ ఇచ్చారు.

"ఇప్పటికే ఇరాన్?లో చాలా మరణాలు, విధ్వంసం జరిగింది. కానీ ఈ మారణహోమాన్ని అంతం చేయడానికి ఇంకా సమయం ఉంది. ఇరాన్ ఇప్పటికైనా అణు ఒప్పందం చేసుకోవాలి. లేదంటే ఆ తర్వాత జరిగే దాడులు అత్యంత భయంకరంగా ఉంటాయి. ఇరాన్?లో ఒక మిగిలదు. ఒకప్పుడు ఇరాన్ సామ్రాజ్యంగా పిలువబడే దానిని కాపాడుకోవాలి" అని ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికే ఒప్పందం చేసుకోవాలని ఇరాన్?కు ఒక చాన్స్ ఇచ్చామని.. కానీ వారు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారన్నారు.ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఆయుధాలను అమెరికా తయారు చేస్తుందని, వాటిలో చాలా ఆయుధాలు ఇజ్రాయెల్ వద్ద కూడా ఉన్నాయని తెలిపారు. గతంలో కొంతమంది ఇరానియన్ తీవ్రవాదులు రెచ్చిపోయి మాట్లాడారు. కానీ చివరకు ఏమి జరగబోతోందో వారికి తెలియదు. వాళ్లందరూ ఇప్పుడు చనిపోయారని అన్నారు.ఇరాన్ తీసుకునే ఏ చర్యనైనా అమెరికా నిశితంగా గమనిస్తోందని తెలిపారు. అమెరికా తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇజ్రాయెల్‌ను రక్షించుకోవడానికి సిద్ధంగా ఉందని నొక్కిచెప్పారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన దాడులను 'అద్భుతం' అని ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పరిమితం చేయాలని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. కాగా, శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టి ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక కమాండ్ కేంద్రాలతో సహా దాదాపు 100 లక్ష్యాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో ఇరాన్ సైనిక, శాస్త్రవేత్తలకు చెందిన అనేక మంది అగ్ర నాయకులు కూడా మరణించారు. ఆరుగురు ప్రముఖ న్యూక్లియర్ సెంటిస్టులు మృతి చెందారు.

# ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు.. థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- మొదటి పేజీ తరువాయి

విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు.అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం.

గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయని, ఇది 2023లో నమోదైన సంఖ్య కంటే దాదాపు పది రెట్లు ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగించింది.రవాణా మంత్రిత్వ శాఖ మరియు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు.

# సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మొదటి పేజీ తరువాయి

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు.

వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

# లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!

- మొదటి పేజీ తరువాయి

తక్కువ సొమ్ము లబ్ధిదారులకు అందించటం లేదని కూటమి సర్కార్ చెబుతోంది. ఇప్పటికే అప్పుల భారంతో మునిగిపోయామని అయినప్పటికీ తమ శక్తికి మించి హామీల అమలు కోసం పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఇప్పటికే అనేకమార్లు సీఎం చంద్రబాబు ప్రకటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పథకాల భారాన్ని తగ్గించేందుకు అడుగులు వేస్తోందని వెల్లడైంది. ఖజానాపై భారం తగ్గించేందుకు ఏపీలో వివిధ ప్రభుత్వ పథకాలను పొందుతున్న లక్షన్నర మంది ప్రభుత్వ ఉద్యోగులను లబ్ధిదారుల జాబితా నుంచి గుర్తించి తొలగించేసింది. దీంతో ఒక్కసారిగా ఉద్యోగులు షాక్ అవుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులుగా చేరి అనేక పథకాల ప్రయోజనాలను పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అనర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు లొసుగులను ఉపయోగించుకుని పథకాలను పొందుతున్నారని భావించటంతో అలాంటి వారిని ఏరిపారేయాలని స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రానున్న కాలంలో మరింత మందిని ఇలా గుర్తించి పథకాలకు అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం కేవలం అర్హులకు మాత్రమే పథకాలను అందించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంత మేరకు తగ్గించవచ్చని భావించటమే ప్రస్తుత పరిణామాలకు కారణంగా తెలుస్తోంది. త్వరలోనే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ కూడా స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో బడ్జెట్లో దానికి కోసం కేటాయింపులకు తగ్గట్టుగా ఆదాయాలను సమకూర్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతోందనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మారటం కొందరిని ఆవేదనకు గురిచేస్తోంది.

# ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

**మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు**

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

**అణు శాస్త్రవేత్తల మరణం**

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్హీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

**వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!**

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్టు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు**

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## మూడు మండలాలకు సంబంధించిన నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ స్పందనలో ఫిర్యాదు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

**అనంతగిరి పెన్ పవర్ జూన్ 13.** నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ శుక్రవారం నాడు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించిన ఏపీయూ డబ్ల్యూ జేఎఫ్ ప్రతినిధులు గతంలో కూడా స్పందన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించడం జరిగిందని, నేటికి ఎటువంటి చర్యలు లేవని తక్షణమే నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ ఏపీయూ డబ్ల్యూ జే ఎఫ్ ప్రతినిధులు స్పందనలో అందించడం జరిగింది, తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఎఫ్



అధ్యక్షుడు బిమిడి త్రినాథ్, కార్యదర్శి వంతల డేవిడ్, ట్రెజరర్ కొర్ర సింహాద్రి, సభ్యుడు కె. రామన్న, అనంతగిరి ఎఎఫ్ సభ్యుడు కే. సింహాచలం పాల్గొన్నారు.

# బెల్టు దుకాణాలకు అండగా నేనున్నాను అంటున్న మణికంఠ వైన్స్




- నిబంధనలకు విరుద్ధంగా కాశీపట్నం మణికంఠ వైన్స్.
- విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు మద్యం ఏరులై పారుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- కాశీ పట్నంలో వైన్ షాప్ బోర్డు
- బ్లాక్ మార్కెట్లోకి విక్రయాలు జరిపేందుకు సంచుల్లో తీసుకు వెళ్తున్న దృశ్యం.
- ఒకే సారి20 మద్యం బాటిల్స్ కొనుగోలు చేసి తీసుకు వెళుతున్న మహిళ
- 16 సంవత్సరాలకే మణికంఠ వైన్ షాప్ వద్ద మద్యం సేవిస్తున్న విద్యార్థులు
- బ్లాక్ మార్కెట్లో విక్రయాలు జరుపు తున్న వ్యాపారి.
- బాటిల్ పై అదనంగా 20 రూపాయిలు తీసుకుంటారని, 50 రూపాయిలు పెంచి మేము విక్రయాలు చేస్తున్నటు తెలుపు తున్న వ్యాపారి











**అనంతగిరి పెన్ పవర్ జూన్ 13.** మూడు మండలాల ఎక్సైజ్ శాఖ ఆదేశాలను బేఖాతారు చేస్తున్న అనంతగిరి మండలం కాశిపట్నం మణికంఠ వైన్ షాపు యాజమాన్యం. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన మద్యం పాలసీ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు మద్యం సరఫరా అమ్మకాలు జరుపుతున్న కాశీపట్నం మణికంఠ వైన్ షాపు యజమాను దారులు. ఒక మనిషికి 3 బాటిల్స్ ఇవ్వవలసి ఉండగా, మణికంఠ వైన్స్ లో మాత్రం బ్యాక్స్ లతో,సంచులతో మద్యం మంచి నీరుల విక్రయాలు చేస్తున్నారు. అనంతగిరి,బొర్రా, డముకు, ములియగూడ, కాశీపట్నం,సుమారు 22 పంచాయతీ గ్రామాలలో ప్రతి కిరాణా దుకాణాల లో మద్యం మంచీ నీరు బొటలా దొరుకుతుంది. మంచినీరు బాటిల్స్ దొరకకపోవచ్చు ఏమో గాని మద్యం బాటిల్స్ ఏ దుకాణానికి వెళ్లిన విచ్చలు విడిగా విక్రయాలు జరుగుతున్నాయి. మణికంఠ వైన్ షాప్ లో 18 సం. వయస్సు నిండని చిన్నపిల్లలకు కూడా మద్యం విక్రయిస్తున్నారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. అనంతగిరి మండలంలో ప్రతి పంచాయతీ గ్రామాలలో బెల్టు దుకాణాల కు మణికంఠ వైన్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నల్ల బజారులో మద్యం క్రయ విక్రయాలు దర్జాగా జరుగుతున్నాయని, మహిళలు నుంచి పూర్తిగా ఆరోపిస్తున్నారు. అరకులోయ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మణికంఠ వైన్స్ నిర్వాహకులు కూటమి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు దుఃఖానాలో ఎమ్మార్పీ రేటు కన్నా బాటిల్ పై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నట్టు దుకాణదారులు తెలుపుతున్నారు. బెల్ట్ దుకాణదారులు బాటిల్ పై 50 రూపాయలు 50 రూపాయలు అదనంగా పెంచి విక్రయాలు జరుపుకుంటున్నారు. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ మద్యం దుకాణం యజమాని అయిన ఒకరికి 3 మద్యం సీసాలు మాత్రమే విక్రయించ వలసి ఉంటుందనీ. అందుకు విరుద్ధంగా ఎక్కువగా విక్రయిస్తే ఎక్సైజ్ శాఖ నూతన పాలసీ ప్రకారం మొదటి విడతగా ఎక్సైజ్ శాఖ హెచ్చరికలతో విడిచిపెట్టి. ఐదు లక్షల రూపాయలు ఫైన్ వేస్తుంది. రెండవ దఫా కూడా అదే ధరలు విక్రయాలు జరిపితే వైన్ షాప్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు దుకాణాల లాటరీ తీయకముందు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారమే ధ్యేయంగా పెట్టుకుని అనధికారిక బెల్ట్ నిర్వాహకులకు 50 సీసాల వరకు విక్రయిస్తూ ప్రభుత్వానికి సవాలు విసిరుతున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండలో ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రోత్సాహంతో కాశీపట్నం మణికంఠ వైన్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా విక్రయాలు కొనసాగిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వైన్ షాప్ నిర్వాకం కారణంగా గతంలో ఎన్నడు లేని విధంగా అనంతగిరి 22 పంచాయతీ కేంద్రాల్లో ఈ దుకాణానికి వెళ్లిన బెల్టు దుఃఖాణా లే దర్శనమిస్తున్నాయని , పలువురు మహిళల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని జనాలు గగ్గోలు పెడుతున్నారు. దీనిపై గతంలో అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కు ఫిర్యాదులు వెళ్లిన నాకెందుకులే అన్నట్లు అతను వ్యవహరించడం జరిగిందని ఆయా పంచాయతీల నుంచి పూర్తిస్థాయిలో విమర్శలు వెళ్లి వెతుతున్నాయి ఎక్సైజ్ సిబ్బంది కార్యాలయంకు పరిమిత మవుతున్నారని, ఏదైనా పండగ వచ్చింది అంటే ఇళ్లలో కుటుంబ సభ్యులు తాగేందుకు ఒక రెండు మూడు బాటిల్స్ నాటు సారా సేవించేందుకు తయారు చేసుకుంటే ఎక్సైజ్ అధికారులు మూడు లీటర్లు నాలుగు లీటర్లు సేవించేందుకు తయారు చేసుకున్న సారా స్వాధీనం చేసుకొని వారికి పై కేసులు నమోదు చేస్తున్నారని, అనంతగిరి మండలంలో ఏడాది నుంచి మణికంఠ వైన్ షాప్ నుంచి బయట దుకాణాలకు మద్యం బాటిల్స్ నీళ్లు బాటిళ్లా సరాఫరా చేస్తుంటే బెల్ట్ దుకాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. వీరు మద్యం దుకాణ దారులకి నుంచి పర్సంటేజ్ వాళ్లది వాళ్లకి నెల నెల వెళ్లిపోవడంతో కనీసం బెల్ట్ దుకాణాలపై కన్నెత్తి చూడటం లేదని విమర్శలు పూర్తిగా వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా, జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, ఎక్సైజ్ సూపర్ డెంట్ సుధీర్ అనంతగిరి మండలం కాశీపట్నం మణికంఠ వైన్స్ నల్ల బజార్లో క్రియా విక్రయాలు జరుపుతూ మద్యం దుకాణాలకు నేనున్నాను అండగా మీకు నచ్చినట్లు వ్యాపారం చేసుకోండి పూర్తిగా బరోస ఇచ్చిన మణికంఠ వైన్ షాప్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, వైన్ షాప్ లైసెన్సు రద్దు చేయాలని పలువురు మహిళల ఆరోపిస్తున్నారు. మణికంఠ మద్యం షాపు యాజమాన్యం పై చర్యలు తీసుకోనియేడల జిల్లా కలెక్టర్ వారికి స్పందన కార్యక్రమంలో వైన్ షాప్ లైసెన్స్ రద్దు చేయాలని ఫిర్యాదు చేస్తామని అనంతగిరి పలు పంచాయతీల్లో మహిళలు తెలుపుతున్నారు.

దీనిపై ఉమ్మడి విశాఖ జిల్లా ఎక్సైజ్ సూపర్ డెంట్ వి. సుధీర్ కు వివరణ కోరగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని పూర్తీ స్థాయిలో తనిఖీలు నిర్వహించి, పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. చర వాణి ద్వారా పెన్ పవర్ అనంతగిరి ప్రతినిధి వివరాలు కోరగా ఈ రోజు నుంచి కొత్తగా అల్లూరి జిల్లాకు నూతన సూపర్ డెంట్ జాయిన్ అవుతారని తదుపరి వివరణ తీసుకోగలరని, ప్రస్తుత సూపర్ డెంట్ చేతులు దులుపుకోవడం జరిగింది.

## దుకాణాలు గృహాలు తొలగిస్తే సర్వం కోల్పోతారు...!



డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 13:** మండల కేంద్రంలో రోడ్డు అక్రమణాల పేరుతో దుకాణాలు గృహాలను తొలగిస్తే సర్వం కోల్పోతారని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గత బుధవారం 11న ఉపతాసిల్దార్ కుమారస్వామికి దీనిపై వినతి పత్రం అందజేశారు. అలాగే రోడ్డు విస్తరణకు 30 అడుగులు పరిమితం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు పంపిస్తానని ఎంపీపీ రమేష్ బాబుకు హామీ ఇచ్చారు.

**నాపై చేసిన తప్పుడు ఆరోపణలు: ఇంచార్జ్ తాసిల్దార్ కుమారస్వామి**

గత బుధవారం 11న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వర్తక సంఘం ప్రజా ప్రతినిధులు ఆదివాసి జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో సుమారు 300 మంది తో జరిగిన సమావేశంలో రోడ్డు విస్తరణ కోసం మాట్లాడటం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బహిరంగంగా జరిగిన సమావేశంలో ఇటువంటి అవకతవకలు జరగలేదని అటువంటిది జేఏసీ నేత మొట్టడం రాజు బాబు తప్పుడు ఆరోపణలు వ్యాఖ్యలు చేయడం సరికాదని డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి పత్రిక సోదరులకు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు ఇరువైపులా ఎంత మేర తొలగించాలో అంతే తొలగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి మూకాలమ్మ, స్థానిక సర్పంచులు పీట సింహాచలం, నత్తూరు సోమన్న దొర, పలువురు వర్తక సంఘం నేతలు మేడి బోయిన చక్కరరావు (చిన్న) ఎస్ కే బి ఖాన్, రేపాటి రమణ, కందుకూటి వెంకటేశ్వర్లు, గని శెట్టి సుబ్బారావు, వాస సురేష్, షేక్ పీరు, వినయ్, రెవెన్యూ అధికారి రాజన్న దొర, వీఆర్వో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు

- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 13** : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరగనున్న వేడుకలకు విశాఖపట్నం జాతీయ ఆతిథ్య నగరంగా ఎంపిక కావడంతో, నగరంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నా యి. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ అధికారులతో కలిసి సమగ్ర క్షేత్ర పరిశీలన, సమీ క్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భం గా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య డా. రాజేష్ కోటెచా, ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు నేతృత్వంలో అధికారులు రుషికొండ బీచ్, ఆర్కే బీచ్, ఆంధ్ర యూనివర్సిటీ, గీతం విశ్వవిద్యాలయం వంటి ప్రధాన వేదికలను సందర్శించారు. ఆయుష్ జాయింట్ సెక్రటరీ మోనాలిసా దాష్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, వీఎంఆర్డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా ప్రదర్శనలతోపాటు సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో అంతర్‌శాఖల సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల సిద్ధత, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన “చివరి మైలు వ్యక్తికి యోగాను తీసుకెళ్లాలి” అనే పిలుపు మేరకు దేశవ్యాప్తంగా యోగా ఉద్యమం ఊపందుకుంటోంది. ఇందుకు అనుగుణంగా “యోగాంధ్ర” అనే వినూత్న రాష్ట్ర ప్రణాళికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందికి పైగా పౌరులకు యోగా సాధనను చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది. యోగాంధ్ర కార్యక్రమ ముఖ్యాంశాలు,లక్ష ప్రదేశాల్లో యోగా శిబిరాలు,పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు,20 లక్షల యోగా అభ్యాసకుల శిక్షణ విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో వేడుకలు,ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించింది. భారతీయ సంప్రదాయంలో పాతుకుపోయిన యోగాను గ్లోబల్ వెల్‌నెస్ ఉద్యమంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అని పేర్కొంది. “యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్” నినాదంతో భారతదేశం సమగ్ర ఆరోగ్య దిశగా ముందుకెళ్తున్న సందర్భంలో, విశాఖప ట్నం ప్రపంచవ్యాప్తంగా ఈ ఉద్యమానికి వేది కగా మారడానికి సిద్ధమవుతోంది. జిల్లా పర్యట నలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారు లతో రాష్ట్ర నోడల్ అధికారి ఎం.టి. కృష్ణబాబు ఏయూ కన్వెన్షన్ హాలు సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమన్వయం వహించి యోగా దినోత్సవ వేడుకలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమీక్షకు ముందు జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి సందర్శన చేశారు.



## దార అర్జున్ దంపతులును పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే

**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 13 :** పెందుర్తి నియోజకవర్గం, అరిపాక పంచాయతీ 11వ వార్డు మెంబర్ ధార అర్జున్ దంపతులును పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు. ఇటీవల సబ్బవరం కేంద్రం దగ్గర రోడ్ ప్రమాదంలో గాయాలపాలైన ఇరువురిని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణల తొలగింపు విస్తారణ పనులు జరగాల్సిందే!

- అభివృద్ధికి రాజకీయ నాయకుల జోక్యం ఆధిపత్యం సరైనది కాదు
- రోడ్డు ఆక్రమణల తొలగింపు తోనే అభివృద్ధి సాధ్యం
- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు /గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13:** 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం నియమాలు అమల్లో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా ఐదవ షెడ్యూల్ ప్రాంత పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రధాన కేంద్రాలలో రోడ్డు విస్తరణ కోసం అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం 100 అడుగులు వెడల్పు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆక్రమణలను తొలగించి అభివృద్ధికి బాటలు వేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు జిల్లా కేంద్రంలో నిత్యం ట్రాఫిక్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు రోగులు సకాలంలో ఆసుపత్రులకు చేరలేని పరిస్థితి నెలకొంది. గిరిజన ప్రాంత ప్రజలంతా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారని,ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభివృద్ధికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పై ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా కూడా కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ఆక్రమణల తొలగింపులో ఏమాత్రం వెనకడుగు వేయకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే, గిరిజన సంఘాలు, ఆదివాసీ సంఘాలతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పిఎం సూర్య ఘర్ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జూన్ 13 :** పిఎం సూర్య ఘర్ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎం సూర్య ఘర్ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ కార్యక్రమం కింద నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఇంకా విస్తృతం చేయాలని ఆయన అన్నారు. ఆసక్తి, ప్రేరణ కల్పించాలని, వారిని వెంటనే లబ్ధిదారులుగా నమోదు చేసి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అవసరమైతే బ్యాంకు రుణాలను అందజేయాలని, బ్యాంకులు సైతం రుణాలను మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు.

జిల్లాలో ఇప్పటి వరకు 162 మంది లబ్ధిదారుల ఇళ్లల్లో సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ లను బిగించడం జరిగిందని, దీన్ని మరింత ఎక్కువగా చేపట్టి విద్యుత్తు చార్జీల నుంచి విముక్తి కలిగేలా లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు ప్రగతి కనిపించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ గృహాల్లో పీఎం సూర్య ఘర్ క్రింద సౌర విద్యుత్తు ప్యానెల్ లను అమర్చి విద్యుత్తు ఉత్పాదకత జరిగి ఆదర్శంగా ఉండాలని ఆయన సూచించారు.

సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలకు సంబంధించి విధివిధానాలను రూపొందించడం జరిగిందని వీటిని సంబంధిత అధికారులు అందరికీ పంపించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గిరిజనుడికి గ్రామసభలు వలన లబ్ధి చేకూరాలని ఆయన అన్నారు. మారుమూల, దూరప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించాలని ఆయన సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డ్రైడే - ఫ్రైడే సీజనల్ వ్యాధులను వ్యక్తిగత పరిశుభ్రతతోనే నివారించవచ్చు

**ములగాడ, పెన్ పవర్, జూన్ 13 :** జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్ నగర్లో శుక్రవారం మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో డ్రైడే–ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మల్కా పురం మలేరియా ఏరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయణలు పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులను వ్యక్తి గత పరిశుభ్రతతోనే నివారించవచ్చన్నారు. పరిసరాల పరుశుభ్రతే తమ ఆరోగ్యానికి భద్రత అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అందుకు అనుగుణంగా తమ ఇంటితో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. దోమల నియంత్రణకోసం శ్రమిస్తున్న అధికార యంత్రాం గానికి ప్రజలంతా సహరించాలని పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవటంతో పాటు ఇంటిలోని ట్యాంకులు, కుండీలను వారానికి ఒకరోజు శుభ్రపర్చడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా హెల్త్ టెక్ని కల్ సూపర్ వైజర్ భవాని, శానిటరీ ఇనిస్పెక్టర్లు నవరత్నం, రమేష్, మలేరియా సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు తదితరులతో పాటు సచి వాలయ హెల్త్ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రిలు, ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బం ది, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.




# స్కూల్ ఫీజుకు వాసుపల్లి రూ.5000 చేయూత.

- కృతజ్ఞతలు తెలిపిన ఎక్స్ వాలంటరీ నూరజాన్
- తల్లికి వందనం కి చంద్రబాబు పంగనామాలు!
- కూటమీ కూతలు,పథకాల్లో కోతలు
- ఇదేనా 40 ఏళ్ల అనుభవ పథకాలు%జ%చంద్రబాబు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఫైర్!



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** బడికి వెళ్లే పిల్లలందరికీ 15,000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన నలభై ఏళ్ల ఇండస్ట్రీ చంద్రబాబు తల్లికి వందనం కి పంగనామా పెట్టాడని మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ ఎద్దేవా చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో వాలంటరీ ఉద్యోగం చేసిన మౌలాలి పంజా నూరజాన్ పిల్లల ఫీజుకు వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో రూ. 5000ల నగదు అందజేసి చేయూతనందించారు.వాలంటరీ ఉద్యోగం లేక, తల్లికి వందనం పథకం రాక పిల్లల ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉన్న ముస్లిం వర్గానికి చెందిన నూరజాన్ కు వాసుపల్లి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉన్న వాలంటరీ ఉద్యోగాలు పీకేసి యువతను రోడ్డున పడేసా రన్నారు. పైగా వారి పిల్లలకు నాడు జగనన్న ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో ఆనాడు అమ్మఒడి అందిస్తే దాని పేరును తల్లికి వందనంగా మార్చి పేద వర్గానికి ఆశలు వల వేసి చంద్రబాబు తన దుర్బుద్ధిని మరొకసారి చాటుకున్నాడని మండిపడ్డారు. బడికి వెళ్లే పిల్లలకు నేడు అమ్మఒడి కుంటి సాకులతో నిలిపివేసి వేలాది మంది తల్లులు ఉసురు పోసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యో గాలు లేక కనీసం పథకాలు కూడా అందక ఎంతోమంది పేదలు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించా రు. తన వద్దకు వచ్చే పేదలు మళ్లీ జగనన్న అధికారంలో ఉంటేనే తమ బతుకులు బాగుప డతాయని కూటమి వచ్చిన ఆరు నెలలకే ప్రజలు విసుగెత్తి చెబుతున్న మాట అని వాసు పల్లి అన్నారు. నీకు 15000 నీకు 15000 అంటూ మభ్యపెట్టి ఇప్పుడు 13000 ఇచ్చి కూడా కరెంట్ బిల్లులు 300 యూనిట్లు దాటాయని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న పేద కుటుంబాలకు కూడా కుంటుషాకులతో తల్లికి వందనంకు చందనం రాసేసాడని చంద్రబాబుపై వాసుపల్లి గణేష్ కుమార్ నిప్పులు చెరిగారు.

ఈ కార్యక్రమంలో సౌత్ బూత్ ప్రెసిడెంట్, 39 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, సత్య వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# 11 సంవత్సరాల సుపరిచిత పాలన వికసిత్ భారత్



**గూడెం కొత్తవీధి, అల్లూరి సీతారామరాజు జిల్లా, జూన్ 9:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 11 సంవత్సరాల సందర్భంగా గూడెం కొత్తవీధి మండలంలో భాజపా మండల అధ్యక్షుడు కాకురు శేఖర్ ఆధ్వర్యంలో భాజపా మండల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి చేర్చాల్సిన అవసరం ఉందని, పార్టీ ఆదేశాల మేరకు జూన్ 15 నుండి 17 వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగులు, జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం, జూన్ 23న డా. శ్యామప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.అమ్మ ప్రేమతో ఒక మొక్క” అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాలను



చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పార్టీ కట్టుబడి ఉందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎక్కువమంది లబ్ధిదారులకు సేవలు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మచ్చుల మంగతల్లి, జీకే వీధి ఎంపీటీసీ రిమల రాజేశ్వరి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోండ్ల చిరంజీవి, మచ్చ రస రామ్ కిరణ్ కుమార్, లక్ష్మణ్, కిముడు మోదీ, వంతల మోహన్, బౌడు వెంకటరమణ, భౌడు సతీష్ దొర, లకే ప్రసాద్, కొర్ర భాస్కరరావు, రిమల పాలు శ్రీను తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ హుకుంపేట మండల అధ్యక్షుడు అనిల్ కుమార్‌కు పరామర్శించిన జీకే వీధి మండల సర్పంచులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్ కుమార్ బైకు ప్రమాదానికి గురయ్యారు. ఇటీవల జరిగిన ఈ ఘటనలో ఆయన గాయాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది.అనిల్ కుమార్‌ను పరామర్శించేందుకు శుక్రవారం ఆయన నివాసానికి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కుందేరి రామకృష్ణ, జీకే వీధి మండల సర్పంచులు, పలువురు పార్టీ నాయకులు వచ్చారు. ఈ సందర్భంగా వారు అనిల్‌ను మానసికంగా ధైర్యం చెప్పి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలి,” అని సూచించారు. “మనమే జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతుండటం బాధాకరం,” అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో లక్కవరపేట పంచాయతీ సర్పంచ్ వీరేంద్ర పడాల్, సంకడ సర్పంచ్ నాగులమ్మ,రింతాడా సర్పంచ్ లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.


# ఎల్లవరం కట్టువీధి- అరగడపల్లి రోడ్డు పనులు ప్రారంభం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీలో ఎల్లవరం కట్టు వీధి నుండి అరగడాపల్లి గ్రామ వరకు రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన ఎంపీపీ బోయిన కుమారి, కూటమి నాయకుల సారాధ్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు కోటి 50 లక్షల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, తెలుగుదేశం పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి పొత్తురు కొండలరావు, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడ మధు, జనసేన పార్టీ నాయకులు రఘువంశి, విజయ కుమారి, దేవుడు, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా,కొర్ర రఘు నాద్, వైఎస్ఆర్సిపి నాయకులు పోత్తూరు గంగరాజు, అరడ సత్తిబాబు, వనపల రాజేష్, లొంజా గణపతి, కంకిపాటి నడిపి పడాల్, శ్రీను,జోగిరాజు, చిట్టిబాబు,కృష్ణా,లక్ష్మణరావు, వెంకట్,చందు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు కొత్త ప్రిన్సిపాల్



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 13:** కొయ్యూరు గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా ఎస్ నరసింహమూర్తి నియమితులయ్యారు. శుక్రవారం ఈయన విధుల్లో జాయిన్ అయినట్లు నూతన ప్రిన్సిపాల్ ఎస్ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను గతంలో తూములో వలస నుండి కొయ్యూరు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ఇంతకుముందు ప్రిన్సిపాల్ విధులు నిర్వహించినట్లే నేను నిర్వహిస్తానని ఆయన తెలిపారు. గత ప్రిన్సిపాల్ లు పాఠశాలకు ఎంతో మంచి పేరు తెచ్చారని వారిలాగే విధులు నిర్వహిస్తానని పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు. విద్యార్థుల యొక్క బాగుబోగులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జీకే వీధి కేజీబీవీలో పదో తరగతి సప్లమెంటరీ ఫలితాల్లో 94% ఉత్తీర్ణత

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ( కేజీబీవీ) పాఠశాల పదో తరగతి విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలలో 94 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 34 మంది విద్యార్థినిలు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# మెడికల్ కళాశాల రక్తదాన శిబిరానికి ఉత్సాహంగా ఎంబిబిఎస్ విద్యార్థులు






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు స్థానిక మెడికల్ కళాశాల లో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎంబిబిఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినిలకు వివరించారు.జిల్లాలో రక్తపు నిలువలు పెంచేందుకు రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు.శనివారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీశంకర్, కోశాధికారి పి.సూర్యారావు, సభ్యులు ప్రసాద్ నాయుడు,సంజీవరావు,రవి, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంపుల గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:**పాడేరు నియోజకవర్గానికి చెందిన రంపుల గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు గురువారం పాడేరు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజుకు వినతిపత్రం అందించారు. గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస పంచాయతీకి చెందిన రంపుల గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గ్రామస్తులు చెరువు పంట కాలువల పూడికతీత, గ్రామంలో జిసిసి కొత్త భవనం మంజూరు, హైవే రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం వంటి ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ, “మీ గ్రామ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన మంజూరులు రావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను,” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంకిపాటి వీరన్న పడాల్, కంకిపాటి రామారావు, పోత్తూరు గోపాలకృష్ణ, వీరభద్రంపడాల్, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, లకవరపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, సంకడ సర్పంచ్ నాగులమ్మ, రింతాడా బొబ్బిలి లక్ష్మి, పూజారి మంగ, పోతురాజు సీతమ్మ, పోతురాజు రాజేష్, లోత సన్యాసిరావు, గబులంగి ముత్యాలమ్మ, కంకిపాటి మల్లు పడాల్, కంకిపాటి బాలయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి బిల్లులను చెల్లించాలని ఫిర్యాదు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ పత్రిక సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 13:**అరకులోయ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన నిర్మాణం చేసిన భవనం బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని శుక్రవారం పాడేరులో ప్రజా పరిష్కార వేదిక స్పందనలో అరకులోయ ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులు ఫిర్యాదు చేశారు.మూడు మండలాలకు సంబంధించిన నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ స్పందనలో ఫిర్యాదు చేశారు.నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ శుక్రవారం ప్రజావాణిలో డిఆర్ఓ పద్మావతికు వినతి పత్రం అందించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు. గతంలో కూడా స్పందనలో ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు. నేటికి ఎటువంటి చర్యలు లేవని తక్షణమే నూతన ప్రెస్ క్లబ్ బకాయి బిల్లులు చెల్లించి ప్రెస్ క్లబ్ భవనం అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు, డిఆర్వో పద్మావతి స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ జిల్లా అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు బిమిడి త్రినాథ్, కార్యదర్శి వంతల డేవిడ్, కోశాధికారి కొర్ర సింహాద్రి, సభ్యుడు కె. రామన్న, కే. సింహాచలం, రాంబాబు, తదితరులు, పాల్గొన్నారు.

# జీవీఎంసీ డి.డి.ఓ.గా ఎం.వి.డి.ఫణి రామ్ కు అదనపు బాధ్యతలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** జీవీఎంసీ డి డి వో గా ఎం.వీ.డి ఫణి రామ్ శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ జూన్ 24వ తేదీ వరకు వ్యక్తిగత కారణాల వలన ఆర్జిత సెలవు లో ఉన్నందున ఆయన నిర్వహిస్తున్న డి డి వో బాధ్యతలను జీవీఎంసీ లో డిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఎం. వి. డి.ఫణి రామ్ ను జీవీఎంసీ డి. డి. ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్ఎన్. హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) బాధ్యతలను జీవీఎంసీ అదనపు కమిషనర్ జనరల్ డి.వి రమణమూర్తికి బాధ్యతలను అప్పగించినట్లు ఉత్తర్వులలో కమిషనర్ పేర్కొన్నారు.

# జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా పల్లంరాజు బాధ్యతలు స్వీకరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజనీరుగా జి.వి. పల్లంరాజు శుక్రవారం జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాం బర్లో బాధ్యతలు స్వీకరించారు.మే 31వ తేదీన జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా ఉన్న పి. శివప్రసా ద రాజు ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గా విధు లు నిర్వహిస్తున్న జి.వి.పల్లంరాజు ను పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ బాబు ఉత్తర్వులను జారీ చేశారు.

# 154 కేంద్రాల్లో సామూహిక యోగ ప్రదర్శన

యోగ ద్వారా శరీర ఆరోగ్యం, మానసిక శాంతి కలుగుతుంది



**బిమిలి, పెన్ పవర్, ఆనందపురం:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్య క్రమంలో భాగంగా జూన్ 14న ఆనందపురం మండలం లోని 154 యోగా శిక్షణ కేంద్రాలలో ఒకేసారి సామూహిక యోగ ప్రదర్శన నిర్వహిం చనున్నారు. ఈ కేంద్రాలు మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటయ్యాయి ఈ కార్య క్రమానికి సంబంధించి ఏర్పాట్లను ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, డిప్యూటీ ఎంపీడీవో ఈరోజు చందక గ్రామ పంచాయతీ పరిధిలోని మండలం ఉన్నత పాఠశాల వద్ద ప్రత్యక్షంగా పర్య వేక్షించారు అక్కడ జరుగు తున్న ఏర్పా ట్లను పరిశీలించి, ప్రతి అంశాన్ని సమీక్షించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, విద్యా ర్థులు, స్థానిక గ్రామస్థులు మాత్రమే పాల్గొనను న్నారని ప్రస్తుతం వాలంటీర్లు లేనందున వారి సేవలు అందుబాటులో లేవని అధికారులు తెలిపారు అయినప్పటికీ, కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో పేర్కొన్నారు యోగ ద్వారా శరీర ఆరోగ్యం, మానసిక శాంతి కలుగు తుందని ప్రతి ఒక్కరు దీనిని ప్రతిరోజు అభ్యా సంగా మార్చుకోవాలని ఎంపీడీవో ఆకాంక్షిం చారు.

# శ్రీ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించిన ప్రసిద్ధ తెలుగు సినీ రచయిత జీకే.భారవి......





- శ్రీ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించడం ఎంతో అదృష్టం....
- ప్రసిద్ధ రచయిత జెకె.భారవి

**నాతవరం పెన్ పవర్ ( జూన్ 13):** ప్రముఖ తెలుగు సినీ రచయిత,దర్శకుడు,పాటల రచయిత అయిన జేకే.భారవి శుక్రవారం నాతవరం మండలం చిక్కుడుపాలెంలోని శివశక్తి క్షేత్రాన్ని సందర్శించారు. జేకే.భారవి భారతదేశ సినిమా రంగంలో ప్రముఖ తెలుగు సినీ రచయిత,దర్శకుడు పాటల రచయిత.ఆయన అసలు పేరు సుదర్శన భట్టాచార్య.వరంగల్ లో జన్మించారు. అన్నమయ్య,శ్రీరామదాసు మొదలైన సినిమాలకు రచయితగా మంచి పేరు తెచ్చుకున్నారు.శ్రీ జగద్గురు ఆదిశంకర సినిమాతో దర్శకుడుగా మారారు.తెలుగు సినిమా రంగంలోనే కాక కన్నడ సినీ రంగంలో కూడా మంచి పేరు తెచ్చుకున్నారు.ఆధ్యాత్మిక చిత్రాలైన అన్నమయ్య, శ్రీరామదాసు, మంజునాథ్,జగద్గురు ఆదిశంకరాచార్యులు,ఓం నమో వెంకటేశాయ, పాండురంగడు మొదలగు చిత్రాలకు రచయిత్రి జేకే భారవి.ఈ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అనేక రకాలైన శివలింగాలు ప్రతిష్టించడం గొప్ప విషయమన్నారు.ఇవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని చెప్పారు.ఇక్కడ గల శివశక్తి క్షేత్ర విశిష్ఠతను తెలుసుకొని సందర్శించడానికి వచ్చానని, ఈ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ముందుగా ఆలయ ధర్మకర్త కేఎస్ఎన్ శర్మ,ఆలయ గౌరవ ధర్మకర్త పోలుపర్తి శ్రీనివాసరావు ఘనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

# జన్మన్ గృహ నిర్మాణాలు పరిశీలించిన దేవదాసు.

- గృహ నిర్మాణం లబ్ధిదారులతో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు.



**అరకులోయ పెన్ పవర్ 13:**అరకులోయ నియోజకవర్గం మండలంలో కొత్త భల్లుగూడ గ్రామపంచాయతీ గ్రామంలో జరుగుతున్న జన్మాన్ గృహ నిర్మాణాలను స్థానికులతో కలిసి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పనులను శుక్రవారం పరిశీలించిన జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు వంతల దేవదాస్. దేవదాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల కోసం ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రధాన మంత్రి –జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ చేపట్టిందన్నారు.ఆదిమ గిరిజనుల సొంత ఇళ్ళు కట్టుకోవాలనే కలను సాకారం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కృతజ్ఞతలు కలిగి ఉండాలన్నారు. ఎటువంటి అలసత్వం లేకుండా గృహాలను త్వరితగిన పూర్తి చేసుకోవాలని చూసించారు. ఎవరైనా అధికారుల వల్ల బిల్లు విషయంలో ఆలస్యం జరిగిన, అవినీతికి పాల్పడిన తనకు పిర్యాదు చెయ్యొచ్చని, పిర్యాదును జిల్లా కలెక్టర్ దృష్టిలో తీసుకెళ్లి, సంబంధిత అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లబ్ధిదారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అరకువాలీ మాజీ మండల అధ్యక్షులు స్వాభి రాంచందర్, కూటమి కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాల మేరకే అక్రమణాలు తొలగింపు...!

- కొయ్యూరు ఇన్చార్జ్ తాసిల్దార్ కుమారస్వామి వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 13:** హైకోర్టు ఆదేశాల మేరకే రోడ్డు ఆక్రమణలదారులకు నోటీసులు జారీ చేశామని కొయ్యూరు ఇన్ఛార్జ్ తహశీల్దార్ కుమారస్వామి శుక్రవారం తెలిపారు. ఆక్రమణల తొలగింపులో భాగంగా ఆక్రమణదారులతో తాను కుమ్మక్కైనట్లు కొందరు నేతలు ఆరోపణలు చేశారన్నారు. కానీ ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సరిపడే స్థలం లేక, ఎంపీపీ బడుగు రమేశ్, పలువురు సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలదారులతో బహిరంగ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కోర్టు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు పక్కన ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారు. మండలంలోని దుకాణదారులు గృహాలు సర్వం కోల్పోతున్నారని ప్రజాప్రతినిధులతో వర్తక సంఘం నేతలు కలిసి ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ కుమారస్వామి తెలిపారు.

# అత్యంత ఘనంగా చందకలో శ్రీ సీతారామ లక్ష్మణుల ఆలయ వార్షికోత్సవం



**బిమిలి, పెన్ పవర్, జూన్ 13 :**ఆనందపురం మండలంలోని చందక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతా రామలక్ష్మణులు సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు శ్రద్ధా భక్తులతో కన్నుల పండుగా జరిగాయి గ్రా మస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమం లో పుణ్యాహవాచనంతో ప్రారంబించి పం చామృ తాభిషేకం నూతన వస్త్రా లంకరణ, విశే ష పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాల పంచింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆగమ ప్రవీణుడు శ్రీమాన్ చామర్తి చిట్టి జగదీష్ అర్చకత్వం నిర్వహిం చగా,గ్రామ పెద్దలు, మహిళలు,రామాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక తతో నిండిన ఈ వేడుకలు గ్రామ మంతా పండుగ వాతా వరణాన్ని సంతరించు కున్నాయి.

అత్యంత ఘనంగా చందకలో శ్రీ సీతారామ లక్ష్మణుల ఆలయ వార్షికోత్సవం

బిమిలి, పెన్ పవర్, జూన్ 13 :ఆనందపురం మండలంలోని చందక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతా రామలక్ష్మణులు సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు శ్రద్ధా భక్తులతో కన్నుల పండుగా జరిగాయి గ్రా మస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమం లో పుణ్యాహవాచనంతో ప్రారంబించి పం చామృ తాభిషేకం నూతన వస్త్రా లంకరణ, విశే ష పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాల పంచింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆగమ ప్రవీణుడు శ్రీమాన్ చామర్తి చిట్టి జగదీష్ అర్చకత్వం నిర్వహిం చగా,గ్రామ పెద్దలు, మహిళలు,రామాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక తతో నిండిన ఈ వేడుకలు గ్రామ మంతా పండుగ వాతా వరణాన్ని సంతరించు కున్నాయి.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో విశేష పూజలు

**ఆలయ ప్రాంగణంలో రెండు వందల యాభై మందికి అన్నప్రసాదం**

**బిమిలి, పెన్ పవర్, జూన్ 13. :**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ట మాసం కృష్ణ పక్షం విదియ శుక్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ, శ్వేతావేణిల ఆర్థిక సహాయంతో చక్కర పొంగలి ప్రసాదం ఏర్పాటు చేయగా అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శు క్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా 5వ శుక్రవారం ఈరోజు విశాఖ సిటీ రామా టాకీస్ వాస్తవ్యులు శంకర్ నాథ్ తల్లి లక్ష్మి మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆలయంలో (250) రెండు వందల యాభై మంది భక్తులకు,పేదలకు అన్న ప్రసాదం నిర్వహించారు అదే విధంగా మార్చి నెల చివరి వారం నుండి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రంలో శుక్రవారం వీరభద్ర స్వామి, విజయలక్ష్మి ల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు,చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా సత్య న్నారాయణ,ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పొట్నూరి వాసు, సుందర శ్రీను, పిల్లా సూరి పాత్రుడు,పిల్లా తమ్మి నాయుడు, శంకాబత్తుల శ్రీను,పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో 50 కుటుంబాలు చేరిక

- జనసేన పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- 41 వార్డ్ జనసేన అధ్యక్షులు ఆంథోని జన్మది నం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** జ్ఞానపురం లో 41 వార్డు పరిధిలో స్థానిక జనసేన పార్టీ వార్డ్ అధ్యక్షులు ఆంతోని శేఖర్ జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా వార్డుకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదగా కండువా వేసుకొని పార్టీలో చేరారు. శేఖర్ జన్మదినం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ, ఆటో కార్మికులకు షర్టు పంపిణీ, మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో అభిమానులు కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మా ట్లాడుతూ వార్డులో ప్రజలకు చేరువగా ఉండి , సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చా రు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ,ప్రజలకు సేవా దృక్పథంతో మరిన్ని కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి శివ ప్రసాద్ రెడ్డి , స్థానిక టీడీ పీ వార్డ్ అధ్యక్షులు మధు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు మరియు అప్పన్న తోపాటు 50 కుటుంబాలు పార్టీలో చేరారు.

అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు జ్ఞానాపురం జంక్షన్ లో ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్టు ను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మీకోసం కు 105 విజ్ఞప్తులు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13** జిల్లా రెవిన్యూ అధికారి, కె. పద్మలత మరియు స్పెషల్ డిప్యూటి కలక్టర్ లోకేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం మీకోసం కార్యక్రమం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమములో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారులు అందించిన ఫిర్యాదులు స్వీకరించం జరిగింది. ఈ వారం మీకోసం కు 105 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఫిర్యాదులను సకాలంలో నాణ్యవంతంగా పరిష్కరించాలని సూచించారు. మీకోసం కు అందిన ఫిర్యాదులలో కొన్ని :

ముంచింగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయితి, నాడుమూరు గ్రామము నుండి సీమాలి నారాయణరావు, గృహ నిధులు గురించి 6 మాసములు నుండి అర్జీ పెట్టుకున్నా నిధులు మంజూరు కాలేదని తెలుపుతూ అర్జీ సమర్పించారు. కొయ్యూరు మండలం అంతాడ గ్రామా పంచాయతి, ఎద్దు మామిడి, సింగూరు గ్రామస్తులు ఎస్.నూకరాజు,వి.రమణ బాబు,యు.సోమరాజు తమ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు చేయాలని అర్జీ పెట్టుకున్నారు. కొయ్యూరు మండలం అంతాడ గ్రామా పంచాయతి ఎద్దు మామిడి గ్రామస్తులు వీ.రమణ బాబు, ఎస్.ఎర్రిబాబు,ఎస్.బాలరాజు వారి గ్రామానికి వాటర్ టాంక్ నిర్మాణము చేపట్టాలని అర్జీ పెట్టారు. పాడేరు మండలం గుత్తిలిపుట్టు పోస్టు, జల్లిపల్లి గ్రామం నుండి మజ్జి రవికుమార్ ఎస్.టి కొండదొర కుటుంబానికి చెందినవారమని,వారి అమ్మాయికి ఏకలవ్య స్కూల్ నుండి ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా తక్కువ మార్కులు వచ్చిన0దున స్కూలులో సీటు ఇవ్వలేదని, అమ్మాయికి ఏకలవ్య స్కూలు నందు ఏ విధంగానైనా సీటు ఇప్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు పెట్టారు. చింతపల్లి మండలం, లంబసింగి పంచాయతి, లంబసింగి గ్రామము నుండి గ్రామస్తులు డా. డి.మహేష్, యం.కృష్ణమూర్తి రాజు, ఎల్.కె.మూర్తి తమ గ్రామములో నాటు సారా నిర్మూలించమని అర్జీ పెట్టారు.

వై.రామవరం మండలం, బొద్దిగండి పంచాయతి, డొంకరాయ గ్రామం నుండి గ్రామస్తులు పి.సంతోష్, జి.వెంకటరావు, జి.సతీష్ వారి గ్రామంలో 50 కుటుంబాలు నివశిస్తున్నాయని, వర్షాకాలంలో వాగులు కుమ్ముతుండడం వలన వాగు దాటడానికి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ అర్జీ పెట్టారు. ఈ కార్యక్రమమునకు సర్వే అండ్ లాండ్స్ సహాయ సంచాలకులు, కే.దేవేంద్రుడు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. విద్యాసాగర్, ఉద్యానవన శాక సహాయ సంచలుకులు రమేష్ కుమార్ రావు, పరిశ్రమల శాఖ సహాయ సంచలుకులు ఆర్ వి రమణ రావు , పశుసంవర్ధక శాక అధికారి సి హెచ్ నరసింహులు, డిమ్ హెచ్ ఓ జమాల్ బాష , అగ్రికల్చర్ ఆఫీసర్ బిఎస్ఎస్ నంద్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లు పంపిణీ...





- పాఠశాలకు మంచి పేరు తేవాలి....
- ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ......

**నాతవరం పెన్ పవర్ ( జూన్ 13):** విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్టు ఉపయోగించుకొని చక్కగా చదువుకోవాలని స్కూలు ప్రధానోపాధ్యాయులు కే. మసత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లును గ్రామ పెద్దలు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు,బ్యాగు,బెల్టులు అందజేయడం మనందరం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. ఈ కిట్లను అందుకొని జాగ్రత్తగా ఉపయోగించి చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాపారపు అప్పలనరస,మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,జనసేన పార్టీ మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,వైస్ చైర్మన్ కరక నవత, మండల తెలుగు అధ్యక్షులు శెట్టి లోవ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సూరిబాబు, శెట్టి గోపి,అంకంరెడ్డి యర్రా పాత్రుడు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో విశేష పూజలు

**ఆలయ ప్రాంగణంలో రెండు వందల యాభై మందికి అన్నప్రసాదం**



**బిమిలి, పెన్ పవర్, జూన్ 13. :**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం విదియ శు క్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు,

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ, శ్వేతావేణిల ఆర్థిక సహాయంతో చక్కర పొంగలి ప్రసాదం ఏర్పాటు చేయగా అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా 5వ శుక్రవారం ఈరోజు విశాఖ సిటీ రామా టాకీస్ వాస్తవ్యులు శంకర్ నాథ్ తల్లి లక్ష్మి మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆలయంలో (250) రెండు వందల యాభై మంది భక్తులకు,పేదలకు అన్న ప్రసాదం నిర్వహించారు అదే విధంగా మార్చి నెల చివరి వారం నుండి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రంలో శు క్రవారం వీరభద్ర స్వామి, విజయలక్ష్మి ల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సభ్యులు పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు,చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా సత్య న్నారాయణ,ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పొట్నూరి వాసు, సుందర శ్రీను, పిళ్లా సూరి పాత్రుడు,పిళ్లా తమ్ము నాయుడు, శంకాబత్తుల శ్రీను,పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ బోర్డు మీటింగ్ సమావేశం





**చోడవరం పెన్ పవర్ జూన్ 13**ఈ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర రాష్ట్ర బీసీ కమిషన్ ఈడి ఉమాదేవి, ఆఫీసర్ రఘు,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి

పట్టణంలో గవర జాతీయులు ఎక్కువ ఉన్న ప్రాంతం లో గౌరీ కళ్యాణమండపం నిర్మించాల్సిందిగా అధికారులు ను కోరారు అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా చేస్తున్న పథకాలు పెన్షన్లు అలాగే బీసీ కార్పొరేషన్ లోన్స్ మళ్ళీ ఆదరణ 2, వీలుఅయినంత తొందరగా అధికారులతో మాట్లాడి లబ్ధిదారులు ఎంపిక చేసి వాటిని అందజేసే విధంగా కృషి చేయాలని అధికారులు ను కోరారు..

తదుపరి విలేకరుల సమావేశంలో మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎన్నికల ముందు వాగ్దానం లో భాగంగా

మొట్టమొదటి నెల నుంచి కూడా పెన్షన్స్ 4000, 6000, 15000, రూపాయలు సూర్యోదయం అవ్వక ముందే సచివాలయం ఉద్యోగస్తులతో, కూటమి పార్టీ నాయకులతో నేరుగా ఇంటికెళ్లి ప్రజలకు అందజేస్తున్నారని

రాష్ట్ర మొత్తంలో అన్ని నియోజకవర్గంలో పాడైపోయిన రోడ్లన్నీ నూతనంగా వేస్తున్నారని

వైసిపి ప్రభుత్వంలో మూసివేసిన అన్నా క్యాంటీన్ అన్నిటిని రాష్ట్రవ్యాప్తంగా తెరిచి పేదవాళ్లకు కడుపునిండా తినే విధంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించారు

అలాగే రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ మళ్లీ ఇవ్వడం జరిగింది,

దీపం పథకం 2 కింద ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఇంటికి కూడా అర్హులైన వారందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం,ఇప్పుడు తల్లికి వందనం పేరుతో 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రతి పిల్లలకు కూడా అర్హులైన తల్లిదండ్రులు అకౌంట్లో వారందరికీ 15000 రూపాయలు అందుచేతనందుకు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని

గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వాగ్దానం కూడా సరిగ్గా నిర్వహించలేదని

పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్, మిగత బోర్డు మెంబెర్స్ పాల్గున్నారు.

# సింహాద్రినాధుని దర్శించుకున్న పలువురు ఐఏఎస్ అధికారులు



**సింహాచలం, పెన్ పవర్, జూన్ 13 :** శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో పలువురు ఐఏఎస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో సారంగి సంతోష్ కుమార్, ఐఏఎస్ కార్యదర్శి ఎంఎన్ఆర్ఇ న్యూఢిల్లీ, జేవియన్ సుబ్రమణ్యం, ఐఏఎస్ జాయింట్ సెక్రటరీ, ఎంఎన్ఆర్ఇ, న్యూఢిల్లీ మరియు పునీత్ కుమార్ ఐఏఎస్ మరియు ఈపీడీసీఎల్ వారు ఉన్నారు. వీరికి ఆలయ పర్యవేక్షణ అధికారి జివిఎస్కే ప్రసాద్ స్వాగతం పలికారు. అధికారులతోముందుగా స్వామి వారి కప్పస్తంభము ఆలింగనము కావించి, స్వామివారి దర్శనం అనంతరము, నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, పర్యవేక్షణ అధికారి ప్రసాద్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# నేటి నుండి 21 వరకు యోగ సాధన

- ప్రతి ఒక్కరూ సాధన చేసే విధంగా చర్యలు తీసుకోండి
- సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13:** గ్రామ,మండల,జిల్లా స్థాయి యోగా పోటీలు పూర్తయ్యాయని,ఈ నెల 14 వ తేదీ శనివారం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం 21వ తేదీ వరకు ప్రతి సచివాలయ పరిధిలో యోగ సాధన జరగాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జే అభిషేక్ గౌడ సూచించారు. శుక్రవారం జేసి జిల్లా, మండల అధికారులు, యోగ ట్రైనర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 3,292 యోగా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని,అన్ని కేంద్రాలలో ఈ వారం రోజులు యోగ సాధన జరగాలని ఆదేశించారు. జిల్లా అధికారులు,డివిజన్,మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు వారికి దగ్గరగా ఉన్న సచివాలయ పరిధిలో యోగ సాధన చేయాలని సూచించారు. జిల్లా అధికారులు యోగ సాధన చేస్తూనే యోగ సాధన పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా యోగ సాధన పోటోలను నోట్ కేమ్ యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రజలను చైతన్య పరచి యోగ సాధనకు ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలో 4.62 లక్షల మంది యోగ సాధనకు నమోదు చేసుకున్నారని జేసి తెలిపారు. నమోదు చేసుకున్న వారందరూ శనివారం నుండి వారం రోజులు యోగ సాధన ప్రక్రియలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, యోగా డే అనంతరం వారు యోగ సాధన నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా యోగ నోడల్ అధికారి ఎం వి ఎస్ లోకేస్వర రావు, జిల్లా, మండల స్థాయి అధికారులు, యోగ ట్రైనర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు 13 మంది ఎంపిక

యోగ నోడల్ అధికారి లోకేస్వర రావు




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూన్ 13:** అల్లూరి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు 13 మంది ఎంపికయ్యారని జిల్లా యోగ నోడల్ అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం వి ఎస్ లోకేస్వర రావు తెలిపారు. శుక్రవారం స్థానిక తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల ఇన్డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్ రావు తో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి యోగా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని మండల స్థాయి పోటీలకు పంపించడం జరిగిందని,అందులో గెలుపొందిన వారిని మూడు ఐటిడిఎల పరిధిలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా స్థాయికి ఎంపిక అయిన వారికి తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు వివిధ విభాగాలలో 13 అంశాలను నిర్వహించడం జరిగిందని,13 అంశాలలో 13 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఎన్ టి ఆర్ జిల్లా ఇందిరా గాంధి స్టేడియంలో జరుగుతాయన్నారు.

# ప్రతిరోజు యోగాచేస్తే ఆరోగ్యం,ఒత్తిడి నుంచి ఉపశమనం







- రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 800 మంది
- విద్యార్థులతో విద్యార్థుల థీమ్ యోగాంధ్ర -2025
- ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు యోగా నేర్పించాలి
- జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి జూన్ 13 :**ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు యోగా నేర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో జరగనున్న 11వ అంతర్జాతీ య యోగా దినోత్సవంను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించిన మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ కె లావణ్య సహకారంతో శుక్రవారం అనకాపల్లి పట్టణం స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 800 మంది విద్యార్థులతో విద్యార్థుల థీమ్ యోగాం ధ్ర -2025 కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించారు. ముం దుగా జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఆయుష్ శాఖ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల థీమ్ యోగాంధ్ర ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారం భించరు. ఈ యోగా ప్రదర్శన లో యోగ గురువు దొరమ్మ నాయుడు, బి అప్పారావు లు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగా దినోత్సవ ప్రోటోకాల్ అనుసరించి ఆ కార్యక్రమాలు అన్నీ కూడా నిర్వహించడం అలాగే విద్యార్థులతో యోగా శిక్షణ చేయించడం జరిగింది మరియు యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి విద్యార్థుల,ఉపాధ్యాయు లు అందరితో చేయించడం జరిగింది.జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయు డు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యోగా చేయడంతో చక్కనైనటువంటి ఆరోగ్యం మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలియ జేశారు, రోజు యోగా చెయ్యడం ద్వారా విద్యా ర్థులు మానసిక శారీరక ఆరోగ్య%శీ% అనేది చాలా బలంగా ఉంటుందన్నారు. జిల్లా ఆయుష్మాన్ అధికారిని డాక్టర్ కె లావణ్య మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేసినట్లయితే అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశ మనం పొందుతారన్నారు. రాబోయే జూన్ 21 వ తారీఖున విశాఖపట్నంలో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కి అందరూ సమాయత్తం కావాలని ప్రతి ఒక్కరితో యోగా యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకో వాలని సూచించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యా శాఖ అధి కారి అప్పారావు, అనకాపల్లి స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ జిల్లా కార్యదర్శి మోటూరు నాగేశ్వరరా వు,అనకాపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి కె.ఎం.నాయుడు మరి యు వ్యాయామ ఉపాధ్యాయులు పి.కమల, డి వి.ఎ స్. కె నాయుడు, తదితర వ్యాయామ ఉపాధ్యా య పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సింహగిరిపై సేవా సంఘాలతో ఏఈఓ ఆనంద్ కుమార్ సమావేశం





**సింహాచలం, పెన్ పవర్, జూన్ 13 :** ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం సింహగిరి శ్రీ సింహాద్రినాధుని దర్శనంనకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు స్వచ్ఛంద సేవా సంఘాలతో నేడు సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్, ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి పద్మనాభరాజు, పిఆర్ ఓ నాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా సంఘాల అధినేతలతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సేవాసంఘాల ద్వారా భక్తులకు కల్పించే వివిధ సేవా కార్యక్రమాలు వివరాలు ఏఈఓ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో నారాయణ సేవా సంఘం, వెంకట అన్నమాచార్య సేవా సంఘం, కామాక్షి సేవా సంఘాలు ఇతర సేవా సంఘాల సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న పాండిచ్చేరి విద్యుత్ శాఖ మంత్రి






**సింహాచలం, పెన్ పవర్, జూన్ 13 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం శుక్రవారం పాండిచ్చేరి హెూం %c% విద్యుత్ శాఖ మంత్రి, ఎ.నమశ్శివాయం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్ రాధా, పర్యవేక్షణాధికారి జివిఎస్ ప్రసాద్, పిఆర్ఓ నాయుడు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభము ఆలింగనము, బేడ మండపం ప్రదక్షిణ, అనంతరము స్వామివారి దర్శనం, వేద పండితులచే వేద ఆశీర్వచనమిచ్చి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, డిఇఓ. ఎస్ రాధా స్వామివారి ప్రసాదాలను బహుకరించారు. వీరితో మల్లాది కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## రోడ్లు దుస్థితి ని రోడ్లు భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన చోడవరం ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ జూన్ 13:**చోడవరం శాసనసభ్యుడు కే ఎస్ ఎన్ ఎస్ రాజు నియోజకవర్గం రోడ్లు యొక్క పరిస్థితి మరియు ప్రజల యొక్క ఇబ్బందులు తెలుసుకుని రోడ్ల యొక్క మరమ్మత్తులు మరియు రోడ్ల యొక్క వెడల్పు కోసం రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ తో చర్చించడం జరిగింది త్వరలో మనందరికీ ఒక శుభపరిణామం వస్తుందని, రోడ్లుకు మోక్షం కలుగుతుందని దీనికి సంబంధించిన అధికారులతో మినిస్టర్ గారు మాట్లాడడం జరిగింది అని శాసనసభ్యులు పేర్కొన్నారు

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ముఖ్యఅతిథిగా పాల్గొన్న నందవరపు సోములు



**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 13 :** భారత రాజ్యాంగ నిర్మాత, హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశ సమగ్ర సామాజిక స్వరూపాన్ని అర్థం చేసుకొని, రాజ్యాంగ రచన చేసి, భావి భారత తరాలకు దిశ నిర్దేశం చూపిన దార్శనికుడు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు అన్నారు. అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖ 92వ వార్డు, వెంకటాపురం, హరిజన ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక అత్యాహ్వానితులుగా నందవరపు సోములు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కటుమూరి శ్రీనివాసరావు, 92వ వార్డు టిడిపి అధ్యక్షులు కంపర ఆనంద్, నవోదయ సేవా సంఘం మాజీ అధ్యక్షులు కంపర కోటేశ్వరరావు, పాఠశాల చైర్మన్ ఎద్దు సన్యాసిరావు, అంబేద్కర్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు ఎద్దు చిన్నదేముడు, అధ్యక్షులు మల్లేటి భీమయ్య, ప్రధాన కార్యదర్శి దివాకల శ్రీనివాసరావు, మొదలగువారు దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు పై ప్రసంగించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, సంఘాల ప్రతినిధులు అయిన బుదిరెడ్డి అప్పలరాజు, రుద్రరాజు నారాయణరాజు, రమేష్ రాజు, కాకి అప్పారావు, బల్ల రామునాయుడుతో పాటు ఉపాధ్యాయులు వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, అప్పలనాయుడు, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం పంచాయతీ ఈవోగా కె.శ్రీనివాసరావు




**చోడవరం పెన్ పవర్ జూన్ 13:**చోడవరం పంచాయతీ కార్య నిర్వహణ అధికారిగా కె.శ్రీనివాసరావు నియామకం అయ్యారు. ఈయన సబ్బవరం పంచాయతీ నుంచి బదిలీపై చోడవరంలో చేరారు. ఇప్పటివరకు ఇక్కడ ఈవోగా పనిచేసిన నారాయణరావు రాయపురాజుపేట కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చోడవరం పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి, ముఖ్యంగా పారిశుద్ధ్య%శీ% త్రాగునీటి సమస్య తలత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు .

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 13 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. అర్చిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో అందరూ బాధ్యత వహించాలి



**పద్మనాభం. పెన్ పవర్ జూన్ 13** :యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో అందరూ బాధ్యత వహించాలని మండల ప్రత్యేక అధికారి. ఆ డిప్యూటీ కలెక్టర్ కె జ్ఞాన వేణి అన్నారు మండల కేంద్రమైన పద్మనాభం మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి గ్రామ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావే శాన్ని ఏర్పాటు చేశారు.జూన్ 21న జరిగిన జిల్లాలో జరిగిన యోగ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అందరూ బాధ్యత వహిం చాలని ఆమె అన్నారు ఈ సందర్భంగా గ్రామ సచివాలయం గ్రామ కార్యదర్శులు ప్రత్యక్ష సమావేశం ఏర్పాటు చేశారు అలాగే మండల స్థాయి అధికారులతో కూడా ప్రత్యక్ష సమావే శాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆనందరావు ఎంపీడీవో ఎం విజయ్ కుమార్. మండల వ్యవసాయ అధికారి బి వెంకట చల%శీ%. మండల పశువైద్యాధికారి మహేష్. మండలి వెంకటేశ్వర రావు మండల ఆర్డబ్ల్యూఎస్ హరీష్. మండల విద్యుత్ శాఖ ఏయి జగన్మోహనరావు తదితరు లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి పట్ల పవన్ కల్యాణ్ సంతాపం

**పెన్ పవర్ జూన్ 13** గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయ్ రూపానీ ఆకస్మిక మరణం పట్ల ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.రూపానీ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గుజరాత్ రాష్ట్రానికి, భారత రాజకీయ రంగానికి విజయ్ రూపానీ చేసిన సేవలను పవన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు జనసేనాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ఇతర ప్రయాణీకులతో పాటు గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా చనిపోవడం విషాదకరం. ఆయన మృతికి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ విషాదకరమైన సమయంలో ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, బీజేపీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ ట్వీట్ చేశారు.

# 15 నుండి చెంచుల జీవనస్థితిగతుల పై అధ్యయనం

## - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 13**

ప్రకాశం జిల్లాలో చెంచు హాబిటేషన్స్ లో ఈనెల 15 నుండి 30 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి ఆ చెంచు హాబిటేషన్స్ లో నివసిస్తున్న చెంచుల జీవనస్థితిగతులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వర్చువల్ గా ఐటిడిఏ పిఓ, విద్య, వైద్య, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, ఆర్ డబ్ల్యూ ఎస్, జిల్లా ఐటిడబ్ల్యుఓ తదితర శాఖల అధికారులతో సమావేశమై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా పరిధిలోని చెంచు హాబిటేషన్స్ లో ఈ నెల 15వ తేదీ నుండి 30 వతేదీ వరకు ధర్తి అబా అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తి శిబిరాలను నిర్వహించి చెంచుల జీవన పరిస్థితులను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో నివేదిక తయారు చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ నెల 15వ తేదీ నుండి 30 తేదీ వరకు రోజుకొక హాబిటేషన్ లో సంబంధిత శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించి వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాల అమలు తీరును, వారి అవసరాలను అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో శాఖా పరంగా హాబిటేషన్ వారీగా నివేదికలు తయారు చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్, శ్రీశైలం చెంచు ప్రాజెక్ట్ పి ఓ ను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఐ టి డి ఏ అధికారి వరలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ బాల శంకర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయతీ రాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### తల్లికి వందనం డబ్బు తల్లులా ఖాతాల్లో జమ
### చెప్పిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి
### సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం
### ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

నాడు ఎన్నికల మ్యానిపేస్టోలో ఇచ్చిన మాటప్రకారం తల్లికి వందనం పథకం నుమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికె దక్కిందని, సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి పేర్కొన్నారు. నాడు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటారో అంతమందికి తల్లికి వందనం అన్నాము, చెప్పిన ప్రకారం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లుల బ్యాంక్ ఖాతాలో జమచేయటం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం లో చెప్పిన మాటకు భిన్నంగా వ్యవహరించారని అందులో రెండు విడతలుగా జమ కాలేదన్నారు. నేడు పిల్లలు కలిగిన తల్లుల ఖాతాలో తల్లి కి వందనం నగదు జమ అవుతూఉంటే తల్లుల కళ్ళలో మెరిసె మెరుపు, తన బిడ్డ చదువుకు భవిష్యత్తు కు తొలి అడుగుగా భావిస్తోందని పేర్కొన్నారు .కష్టాలు తీరాయని పిల్లల్ని చక్కగా చదివించుకోగలం అన్న ధీమా తృప్తి తల్లుల మోములో చిరునవ్వులు చిందిస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వాని ఆశీర్వదిస్తున్నారని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యా రంగం లో పెనుమార్పులు చేసి ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే దీపం టూ పథకం అమలుచేసిందని సంవత్సరానికి మూడు సిలెండర్లు ఇవ్వడం వల్ల ఇంట్లో చీకట్లు పోయాయని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ప్రకటించారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అప్పుల ఊబిలో దించిఖాళీ ఖాజానాను ఇచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట, హామీ నిలబెట్టుకునే ప్రభుత్వ మే కూటమి ప్రభుత్వం అన్నారు. ఆర్థిక ఇబ్బందులు అధిగమించి అభివృద్ధి ని కూడా పరుగులు పెట్టిస్తున్నారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , నారా లోకేష్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో, సంక్షేమం అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# అధ్వానంగా మారిన ఆర్టిసి బస్సు షెల్టర్

### పట్టించుకోని ఆర్టీసీ అధికారులు -అసౌకర్యానికి గురవుతూ, ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు.









**కొమరోలు పెన్ పవర్ జూన్ 13**

కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో నిర్మించిన ఆర్టీసీ బస్ షెల్టర్ అద్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతూ, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఖాళీ స్థలంలో గతంలో ఆర్టీసీ బస్ షెల్టర్ ను నిర్మించారు. అందులో ప్రయాణికులు కూర్చునేందుకు నాపరాలతో బెంచీలు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ ఎదురుగా తాగునీటి సౌకర్యం కోసం చేతి పంపును కూడా ఏర్పాటు చేశారు . తాత్కాలికంగా విద్యుత్ సౌకర్యం కూడా అప్పట్లో కల్పించారు. ప్రారంభంలో బస్సు షెల్టర్ ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండేది. దీనితో ప్రయాణికులు ఎండ, చలి ,వర్షం నుంచి కాపాడుకునేందుకు బస్ షెల్టర్ ను ఉపయోగించుకునేవారు .అయితే కాలక్రమేనా బస్సు షెల్టర్ అద్వాన స్థితికి చేరింది. బస్సు షెల్టర్ లోపల పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడంతో లోపల చెత్తాచెదారం పేరుకుపోయి అసహ్యంగా మారింది .అంతేకాక యాచకులు రాత్రి వేళల్లో బస్ షెల్టర్ లో పడుకోవడం, నేలను , బెంచీలను అసహ్యంగా చేయడంతో ప్రయాణికులు లోపలికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బస్ షెల్టర్ లోపల విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకటిలో లోపల కూర్చున్నందుకు ప్రయాణికులు ఇష్టపడడం లేదు. ఇక బస్సు షెల్టర్ బయట ఉన్న చేతి పంపు కూడా నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది . అంతేగాక బస్సు షెల్టర్ వెలుపల ఉన్న మురికి కాలుపై వేసిన బండలు కూడా పగిలిపోవడంతో మురికి కాలువ నుంచి వస్తున్న దుర్వాసనను ప్రయాణికులు భరించలేక బస్ షెల్టర్ వైపు చూడాలంటేనే అసహ్యించుకుంటున్నారు. దీనితో ప్రయాణికులు సమీపంలోని ఇళ్ళ పంచలలో, చెట్ల కింద ,,టీ కొట్టు ఎదురుగా ఉన్న బెంచిలపై కూర్చుని బస్సుల కొరకు వేచి చూడవలసి వస్తున్నది. కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండ్ అధ్వాన్నంగా మారి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు బస్సు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. బస్ షెల్టర్ అద్వానంగా మారడంతో తాము తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నప్పటికీ తమకు సౌకర్యాలు కల్పించేందుకు అటు ఆర్టీసీ అధికారులు ఇటు కొమరోలు మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# మూలకు చేరిన కియోస్క్ యంత్రాలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 13**

రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసింది. రైతులకు ఎరువులు, విత్తనాలు, వివరాల సేకరణ కోసం కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేసినా అవి మూలకు చేరాయి. సాగు విస్తీర్ణం, ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు అవసరం ఉన్నాయా లేదా అని సర్వే చేయకుండానే ప్రతి సచివాలయానికి ఒక ఆరేబీకేను, సొంత భావనాన్ని సైతం నిర్మించారు. వాటిని అందుబాటులోకి తీసుకువచ్చే వరకు తాత్కాలికంగా అద్దె భవనాల్లో, కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల్లో నిర్వహించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు పెద్ద ప్రయోజనం లేకున్నా ప్రజాధనం దుబారా చేస్తూ ఫర్నీచర్, కియోస్క్ యంత్రాలను పంపిణీ చేసింది. మండలం లో ఎక్కువ శాతం అన్ని కేంద్రా ల్లోనూ యంత్రాలు నిరుపయోగంగా దర్శన మిస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో వాటిని ప్రారంభించకుండానే మూలన పడేశారు. అదికారులు, సిబ్బందితో సంబంధంలేకుండా రైతులే ఆర్బికే లకు వచ్చి స్వయంగా తమకు అవసరమైన ఏరువులు, పురుగు మందులు, విత్తనాలు అవసరమైన పరిమాణంలో కియోస్క్ యంత్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. నేరుగా రైతు ఇంటికే వాటిని సరఫరా చేస్తారు. మార్కెట్లో పంటల ధరలు, వాతావరణ మార్పులు తదితర వివరాలు ఆర్బీకే పరిదిలో ఉన్న రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కియోస్క్ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించలేకపోవడం తో రైతులు తమకు అవసరమైన ఎరువులు, విత్త నాలు ఎలా నమోదు చేయాలో తెలియక పట్టించుకో లేదు. కొంత మంది నమోదు చేసుకున్నా ఇంటికి ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేసింది లేదనీ రైతులు తెలుపుతున్నారు. ఆర్బి కేలకు కియోస్క్ యంత్రాలు సరఫరా చేసినా నేటికీ చాలా కేంద్రాల్లో ప్రారంభించలేదు. ఒక్కో యంత్రానికి సుమారు రూ.67 వేలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ల్యాప్ టాప్, మొబైల్ కి లేటెస్ట్ అప్ డేట్స్ తో యాప్ లో వచ్చాయని, దాంతో యంత్రాన్ని వాడడం లేదని అర్ బి కే సిబ్బంది చెబుతున్నారు. వీటికి బదులు కంప్యూటర్లు పంపిణీ చేసినా ఉప యోగ పడేవని రైతులు సిబ్బంది ఆరోపిస్తున్నారు.

# తల్లికి వందనం జాబితాను సచివాలయం నోటీసు బోర్డుపై ప్రచురణ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన అర్హుల జాబితా మరియు అనర్హుల జాబితాను చంద్రశేఖరపురం గ్రామ సచివాలయం 1, గ్రామ సచివాలయం 2 పరిధిలోని సచివాలయం కార్యాలయం దగ్గర నోటీసు బోర్డు నందు ప్రచురించినట్లు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం 1లో తల్లికి వందనం అనర్హుల జాబితాలో 61 మంది అలాగే గ్రామ సచివాలయం 2లో అనర్హుల జాబితాలో 62 మంది ఉన్నట్లు తెలిపారు. సచివాలయాల పరిధిలోని గ్రామ ప్రజలు జాబితాను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల కార్యాలయం నందు సంక్షేమ సహాయకులు ను సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి పాటల పోటీలకు ఎంపికైన వర్ల గోవిందమ్మ



**కందుకూరు పెన్ పవర్,జూన్ 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ సారధ్యంలో విశాఖపట్నం నగరంలో జూన్ 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న భారతప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా స్థాయిలో జూన్ 13న (శుక్రవారం) నెల్లూరు నగరంలో జరిగిన పాటల (సంగీతం) పోటీలలో కందుకూరు మండలం , పందలపాడు గ్రామ సచివాలయం నుంచి పాల్గొన్న వర్ల గోవిందమ్మ నెల్లూరు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకొని , త్వరలో విజయవాడ నగరంలో రాష్ట్ర స్థాయిలో జరుగనున్న పాటల పోటీలకు ఎంపికైన సందర్భంగా పందలపాడు గ్రామ సచివాలయం సిబ్బంది , బంధువులు , స్నేహితులు గ్రామ ప్రజలు గోవిందమ్మ ను అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విలువలతో కూడిన విద్యను అందించడమే

# విపిఆర్ విద్యా లక్ష్యం

## విపిఆర్ విద్య పాఠశాలలో విద్యార్థులకు కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు ,పెన్ పవర్ – ప్రతినిధి జూన్ 13**

విలువలతో కూడిన విద్యను అందించడమే విపిఆర్ విద్య పాఠశాల లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కనుపర్తిపాడు లోని విపిఆర్ విద్య పాఠశాలలో శుక్రవారం స్కూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో పాటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే, ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను నిరుపేద పిల్లలకు అందించేందుకు 2016లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ విద్య పాఠశాలను ప్రారంభించారన్నారు. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తూ పాఠశాల ముందుకు సాగుతుందన్నారు. ఇందుకు కారణమైన ప్రిన్సిపాల్ ను, అదేవిధంగా అధ్యాపక బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పేద పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే విపిఆర్ విద్య పాఠశాల ప్రధాన లక్ష్యమని ఆమె ఉద్ఘాటించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ ఏడాది 587 మార్కుల సాధించిన గాయత్రి అనే విద్యార్థిని ఉన్నత చదువులకు విపిఆర్ ఫౌండేషన్ సహాయం చేస్తుందన్నారు. విద్య విలువ తెలిసిన వ్యక్తి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, ఆయన సేవా తత్పరతకు విపిఆర్ విద్య ఒక కొలమానమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో మంత్రి నారా లోకేష్, ఆధ్వర్యంలో రాష్ట్రంలో పాఠశాల విద్య అభివృద్ధి చెందుతుందని, ఇటీవల షైనింగ్ స్టార్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను సన్మానించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల షైనింగ్ స్టార్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న ముగ్గురు దివ్యాంగ విద్యార్థులను ఉన్నత చదువులు చదివించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. విపిఆర్ లాంటి వ్యక్తిని ఇన్స్పిరేషన్ గా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. మీ ద్వారా మరో 10 మంది విద్యార్థులకు మేలు జరిగేలా కృషి చేయాలని ఆమె కోరారు. పిల్లల విద్యాభివృద్ధిపై ఆయా తల్లిదండ్రులు తప్పకుండా దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. క్రమశిక్షణ నేర్పించాల్సిన బాధ్యత అటు పాఠశాలతో పాటు ఇటు తల్లిదండ్రులపై కూడా ఉంటుందని చెప్పారు. రోజులో ఒక గంట సమయం విద్యార్థులతో గడిపితే అనేక విషయాలు తెలుస్తాయని అన్నారు. విపిఆర్ విద్య పాఠశాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థి అంటే సమాజంలో ఒక గౌరవం ఏర్పడాలన్నారు. ఇక్కడ క్రమశిక్షణ చాలా ముఖ్యమని, క్రమశిక్షణ లేని విద్యార్థులను ఇంటికి పంపే విషయంలో ఎలాంటి సంకోచం ఉండదన్నారు. కాబట్టి విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజాన్ని తీర్చిదిద్దేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

## నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో

# ఫీజుల దోపిడీని నిలువరించాలి

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి




**కావలి పెన్ పవర్ – జూన్ 13**

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు దోపిడీని నిలువరించి ,తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థలు జరుగుతున్న దోపిడీ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్ ఫీజు కాకుండానే బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పండగలకు ,స్కూల్ ఫేర్వెల్ ఫంక్షన్లకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నిర్ణయానికి స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, స్థానిక విద్యాశాఖ అధికారులతో గవర్నింగ్ బాడీ నియమించి ఫీజులను నిర్ణయించాలని ఆ ఫీజులను స్కూలు నోటీసు బోర్డులో డిస్ ప్లే చేయాలని ఉన్నప్పటికీ అది ఎక్కడ అమలు కావడం లేదని అన్నారు. కనీసం స్కూల్ రీఓపెనింగ్ అప్పుడు విద్యాశాఖ అధికారులు కనీసం ప్రైవేటు విద్యా సంస్థలని పర్యవేక్షించడం కానీ, ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారని కానీ, బుక్స్ యూనిఫామ్ పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారు అని కానీ పరిశీలించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. బుక్స్ పేరుతో యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేయకూడదని చట్టం ఉన్న ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు టెక్నో, ఈ టెక్నో, ఐఐటి, ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ, ఒలింపియాడ్, తదితర పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు దండుకుంటున్నారని తెలిపారు. స్కూల్ పేరు ముందు ఎటువంటి పేర్లు యాడ్ చేయకూడదని చట్టం ఉన్నా కూడా ప్రైవేట్ విద్యా సంస్థలు వాటినే ధిక్కరించి రకరకాల పేర్లతోటి తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి వారిపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు.విలేకరులకు, సామాజిక కార్యకర్తలకు, సామాజిక సేవా కార్యకర్తలకు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు, ఫీజు రాయితీ ఇవ్వమని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అవి కూడా ఎక్కడా అమలు అవుతున్న పరిస్థితి లేదన్నార.ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎక్కడ విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదని అన్నారు. 25% ఉచిత సీట్లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యా సంస్థలు గా నడుస్తున్న స్కూల్స్ ప్రభుత్వ జీవోలను చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థల ముడుపులకు తలొగ్గి నటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులతో దోపిడిని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు ఆమంచి సుబ్బు, కే మహేంద్ర లు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ను ఇళ్లకి బిగించే ఆలోచన

# ప్రభుత్వం మానుకోవాలి

### పసుపులేటి పెంచలయ్య



**కావలి పెన్ పవర్ – జూన్ 13**

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించే విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినగర్, కసాయి వీధి, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాలలో స్టిక్కర్లను అంటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ గతంలో పరిపాలించిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి జనంపై భారాలు మోపిందని అప్పుడు తెలుగుదేశం పార్టీ కరెంటు చార్జీలు పెంపు స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని వ్యతిరేకించిందని మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలలకే సుమారు 16 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీల భారం ప్రజలపై మోపిందని పెరిగిన కరెంటు చార్జీలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ప్రజలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఇప్పుడు 200 యూనిట్లు పైన కరెంటు కాలిన గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించి ఇంకా కరెంటు చార్జీలను అధికంగా గుంజాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నదని స్మార్ట్ మీటరు రేటు కూడా వేల రూపాయల్లో ఉంటుందని మీటరు రేటు కూడా ప్రతి నెల కరెంటు బిల్లుతో కలిపి ప్రజల నుండి వసూలు చేస్తారని కొన్ని రోజులు గడిచిన తర్వాత ప్రీపెయిడ్ కార్డు ద్వారా కరెంటు బిల్లును ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని ఇలా ప్రజల్ని ఇబ్బందులు పెట్టడం ప్రజలపై భారాలు మోపడం ఈ కూటమి ప్రభుత్వం మానుకోవాలని ప్రజలపై భారాలు మోపి అదాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే పని చేస్తున్నారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ట్రుఆప్ చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఇళ్ళకు బిగించే విధానాన్ని మానుకోవాలని సూపర్ సిక్స్ హామీలను అన్నిటిని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెరిగిన కరెంట్ చార్జీల ధరల పై ప్రజలు పోరాటాలను కొనసాగించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై కృష్ణమోహన్ సీనియర్ నాయకులు పి. తిరుపాలు నాయకులు వి. బాబురావు, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పొందాలంటే

# ఈ కే వై సీ తప్పనిసరి

ఈ పథకానికి అర్హులు కాని వారు
రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ,ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించు వారు, వ్యవసాయ భూములు లేని వారు, సంస్థా గత భూములు ఉన్నవారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి అర్హులు కారు.
మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత.



**కావలి రూరల్ – పెన్ పవర్ జూన్ 13**

అన్నదాత సుఖీభవ 25- 26 కు గాను కావలి మండలం నుంచి 9000 రికార్డులు అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలను అనుసరించి అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ప్రతి సర్వే నెంబరు వెరిఫై చేసి సబ్మిట్ చేయడం జరిగింది. ఆర్ టి జి ఎస్ వ్యాలిడేషన్ తర్వాత వారి యొక్క ఆధార్ నంబర్లు అనుసరించి అర్హత గల 5523 రైతుల రికార్డ్స్ మాత్రమే ఈకేవైసీకి రావడం జరిగింది. ప్రతి రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ దగ్గర అన్నదాత సుఖీభవ పోర్టల్ నందు ఈ కేవైసీ చేసిన రైతులు మాత్రమే అన్నదాత సుఖీభవ బెనిఫిట్ కు అర్హులని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి రైతు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలోని ఇన్చార్జీల ను కలిసి ఈకేవైసీ నమోదు చేసుకోవలసినదిగా కావలి మండల వ్యవసాయ అధికారి ఎ.లలిత తెలియజేశారు. అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం ఒక రైతు కుటుంబానికి ఒకరికి మాత్రమే సంవత్సరానికి 20,000 రూపాయలు మూడు దఫాలుగా పీఎం కిసాన్ తో కలిపి వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ పంటల సాగు ఖర్చుల కోసం మాత్రమే జమ చేయడం జరుగుతుంది. ప్రతి రైతు వారి ఆధార్ నెంబరు తో వారి భూమి, బ్యాంక్ ఎన్ పి సి ఐ లింక్ జరిగి ఉండి మరియు ఈ కేవైసీ చేసిన రైతు కుటుంబాలకు మాత్రమే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ అందజేయబడుతుంది. అదేవిధంగా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించువారు, వ్యవసాయ భూములు లేని వారు, సంస్థాగత భూములు ఉన్నవారు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి అరులు కారు. ఇవి కాక అరత ఉండి ఇంకా మా పేర్లు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రాలేదు అన్న గ్రీవెన్స్ ఉన్న అరత గల రైతులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ బెనిఫిట్ పొందడానికి త్వరలో అవకాశం ఇస్తారు,కాబట్టి వారి వారి వివరాలు రైతు సేవా కేంద్ర ఇన్చార్జి దగ్గర ఇచ్చి పెట్టాలని, అదేవిధంగా రిజెక్ట్ అయిన రైతుల వివరాలు ఎందుకు రిజెక్ట్ అయ్యారు కారణాలు తో సహా త్వరలో ఇస్తారని , కావున రైతు సోదరులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ వివరాలు రైతు సేవ కేంద్రం ఇన్చార్జిల దగ్గర ఇచ్చినట్లయితే అర్హత గల రైతుల వివరాలు, ప్రభుత్వం వారు అవకాశం కల్పించినప్పుడు అన్నదాత సుఖీభవ పోర్టల్ లో పొందుపరుస్తారని కావలి మండల వ్యవసాయ అధికారి ఏ.లలిత తెలియజేశారు.

## పునీతి అంతోని వారి సప్రమ్



**బిట్రగుంట పెన్ పవర్ జూన్ 13**

బోగోలు మండలం అరవ పాలెం ఉన్న పునీతి అంతోని వారి ఉత్సవాలను ఘనంగా జూన్ 1 నుంచి జూన్ 13 వరకు నిర్వహించారు పునీతి అంతోని వారిని విశ్వనాథరావుపేట పంచాయతీలో బోగోలు పంచాయతీలో బాణాసంచారం తో ఊరేగించారు 14వ తేదీ మధ్యాహ్నం పునీతి అంతోని వారి ఉత్సవాన్ని పురస్కరించుకొని అరవపాలెంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో అంతోని వారి భక్తులు పాల్గొన్నారు.

# పీహెచ్సీ పరిసరాల వరకే ర్యాలీ, నినాదాలు ... ఇది ఎక్కడ విడ్డూరం



**సీతారామపురం –పెన్ పవర్ –జూన్ 13**

ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే మలేరియా మహోత్సవాలలో భాగంగా మలేరియా అంతానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పీహెచ్సీ సిబ్బంది శుక్రవారం ర్యాలీ నినాదాలు నిర్వహించారు. అయితే ప్రజలకు మలేరియా పట్ల అవగాహన కల్పించే ర్యాలీ నినాదాలు వంటివి కేవలం పీహెచ్సీ పరిసర ప్రాంతంలో మాత్రమే నిర్వహించడం విడ్డూరంగా ఉంది. వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను సిబ్బంది పిహెచ్సి నుండి ర్యాలీగా నినాదాలు చేస్తూ బస్టాండ్ కూడలి వరకు వచ్చి మానవహారం నిర్వహించి బ్యానర్ లను ప్రదర్శిస్తూ కనీస అవగాహన కల్పించేవారని ప్రస్తుతం అటువంటి పరిస్థితి కనిపించకపోగా తూతూ మంత్రంగా ప్రభుత్వ ఆదేశాలను పిహెచ్సి పరిసరాల వరకే పరిమితం చేస్తూ ర్యాలీ నినాదాలు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లుగా సోషల్ మీడియా మాధ్యమాలలో పోస్టులు పెట్టుకోవడంతోనే సరిపోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన సిబ్బంది నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకోవడం ఏమిటని స్థానికులు వాపోతున్నారు. దేశం మొత్తం కరోనా గురించి కంగారు పడుతుంటే ఒక్క సీతారాంపురం పిహెచ్సిలో దాని గురించి ఎక్కడ ప్రచారం లేదు అవగాహన సదస్సు లేదు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 13 :**

చిలకలూరిపేట : స్నేహం, సేవా అనే దృక్పథంతో ఇన్నర్‌వీల్ క్లబ్ పని చేస్తుందని క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని సుగాలీ కాలనీలో నివాసం ఉండే కోటమ్మబాయి అనే దివ్యాంగురాలికి శుక్రవారం ట్రైసైకిల్ అందజేశారు. స్థానిక స్వాతి జ్యువలర్స్ అధినేత కొత్తూరి సూర్య నారాయణ అందించిన ఆర్థిక సహాకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు గట్టు సరోజిని తెలిపారు. గతం నుంచి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవకు ప్రతిరూపంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి దోహదపడతాయని వెల్లడించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలువురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ తియ్యగూర రమాదేవి, డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

**వరుసగా రెండో ఏడాది పుస్తకాల ఖర్చులు చెల్లించిన ఎస్ ఐ సందీప్**



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 13**


ఖాకీలు అంటే లాఠీలు చేతబట్టి తమ కఠిన్యాన్ని చూపుతారనేది నేటి సమాజంలో ఉన్న అపోహ. అదంతా తమ విధి నిర్వహణలో భాగమేనని, వ్యక్తిగతంగా తమకు కూడా తోటి వారిని ఆదుకునే హృదయం ఉంటుంది అని కొందరు పోలీసులు తమ సేవభావాన్ని చూపుతుంటారు. అటువంటి వారిలో కంకిపాడు ఎస్ ఐ గా చేస్తున్న సందీప్ ఒకరు. చల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థినికి వరుసగా రెండవ ఏట తన చదువుకు అయ్యే పుస్తకాల ఖర్చును అందించారు. రాయవరపు గాయత్రి అనే విద్యార్థిని చిన్నతనంలోనే తన తండ్రిని కోల్పోగా, తన తల్లి రోజువారీ కూలీగా పనిచేస్తూ తన బిడ్డను పోషిస్తుంది. తన బిడ్డ గాయత్రి ని చదివించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం కొందరి మిత్రుల ద్వారా తెలుసుకున్న ఎస్ ఐ సందీప్ గాయత్రి చదువు అయ్యే పుస్తకాల ఖర్చును తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు.

## నేడు కొండవీడుకోటలో యోగా కార్యక్రమం

**పునఃనిర్వహణకు అధికారులు ఏర్పాట్లు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 13**

కొండవీడు : అకాల వర్షం కారణంగా రద్దయిన కొండవీడు కోటలో యోగా కార్యక్రమం తిరిగి శుక్రవారం ఉదయం నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21)ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'యోగాంధ్ర - 2025' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ యోగా శిబిరాన్ని ముందుగా జూన్ 11న నిర్వహించాల్సి ఉండగా, అకాల వర్షం వల్ల తాత్కాలికంగా రద్దు చేశారు. వర్షం తగ్గిన నేపథ్యంలో, పునః నిర్వహణకు అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని జిల్లా యంత్రాంగం ప్రకటించింది. పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు ఆధ్వర్యంలో టూరిజం, అటవీశాఖల సమన్వయంతో జరిగే ఈ కార్యక్రమాన్ని చెక్‌పోస్టు వద్ద ఉదయం 6 గంటల నుంచి గంటన్నరపాటు నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు, యువత తదితరులు పాల్గొననున్నారు. కోటప్పకొండ, నాగార్జునసాగర్‌లలో విజయవంతంగా జరిగిన యోగా కార్యక్రమాల తరహాలోనే ఈ శిబిరాన్ని కూడా విశేషంగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 13:**

బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు పెద్దఎత్తున ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలివచ్చారు. పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు,మహిళలు,ఉద్యోగాల కోసం యువత,సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్య సాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాల నుంచి గట్టెక్కేందుకు బాధితులు పెద్దఎత్తున తరలివచ్చారు.అందరి నుంచి వినతులు,పిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.

# అపర సంజీవని సీఎంఆర్‌ఎఫ్..

**రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన, ఎమ్మెల్యే నసీర్..**



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఆర్థిక అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. నగరంలోని షేక్ కరిమున్నీసా, చేవూరి రమాదేవి, కందుల శివసృజన్ రామిరెడ్డి వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆస్పత్రులతో చికిత్స తీసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం వీరందరూ అప్పులు చేసి, వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత కోసం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించగా వెంటనే స్పందించారు. బాధితుల వివరాలు తెలుసుకుని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో షేక్ కరిమున్నీసాకు రూ.1.49,538, చేవూరి రమాదేవికి రూ.2,32,099, కందుల శివసృజన్ రామిరెడ్డికి 100280 మంజూరయ్యారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది పాలన ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా సాగిందని తెలిపారు. ఒక విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తిరిగి రాష్ట్రంలో ప్రగతికి బాటలు పడ్డాయని వివరించారు. యువత భవితకు సరికొత్త చిరునామాగా సాగిన ఏడాది సుపరిపాలనను ప్రజలందరూ పెద్ద మనసుతో దీవిస్తున్నారని పేర్కొన్నారు. మరింత సేవ చేసే విధంగా పాలన అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్స్ ముప్పవరపు భారతి, పోతురాజు సమత, వేముల జ్యోతి, శనక్కాయల రాజకుమారి, రిహానా తదితరులు పాల్గొన్నారు.

# ఏ బిడ్డను చదివించాలో తేల్చుకో

**- జగన్మోహన్ రెడ్డి, ప్రతి బిడ్డను చదివించమ్మా - చంద్రన్న**

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

ఒక బిడ్డను బడికి పంపితే రూ.15,000.. ఇద్దరు బిడ్డలను బడికి పంపితే ఆ తల్లికి రూ.30,000 సంవత్సరానికి. ఇస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీమతి భారతి రెడ్డి చెప్పారు, జగన్మోహన్ రెడ్డి చేయలేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసి చూపించారు,నాడు ఇద్దరు, లేదా అంతకన్నా ఎక్కువ బిడ్డలున్న తల్లికి జగన్మోహన్ రెడ్డి పరీక్ష పెట్టాడు.నీ బిడ్డలలో ఏ బిడ్డను చదివించుకుంటావో నువ్వే తేల్చుకో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నాడు. కన్నపేగు ఏ బిడ్డను ఎంచుకోగలదు. ఒకరికి మంచి, ఒకరికి చెడు చేయగలదా?? మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలు విని,? ఆ తల్లుల కన్నీటి బాధలు విన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.నీకు ఎంత మంది బిడ్డలుంటే ఆ బిడ్డలందరినీ చదివించే బాధ్యత నాది.ప్రతి బిడ్డను చదువించమ్మా. నీ బిడ్డలందరికీ ఒక్కరికీ రూ.15,000 వేలు నేను ఇస్తాను ఎన్నికల ప్రచారంలో అన్నాడు. 67 లక్షల మంది తల్లులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఒక్కొక్కరికి రూ.15,000 వేలు చొప్పున ఆ తల్లుల అకౌంట్లలో జమచేసి చేతల్లో చూపించాడు. కానీ గాలి



మాటలు చెప్పే నాయకుడు ఇచ్చిన మాటను ఆ గాలికే వదిలేస్తే బాధ్యత తెలిసిన వాడిగా చంద్రన్న చేతల్లో చేసి చూపించాడు. సుపరిపాలన లోతొలిఅడుగు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం !



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీఓట్నం, జూన్,13:**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో ప్రధాన కార్యదర్శి కే టి ఎన్ వి మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 72 రోజులు విజయవంతంగా పూర్తి అయినవి అని వర్షాలు పడే వరకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మార్చి నెలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. డా. కొల్లూరి ఈ కార్యక్రమాన్ని గత తొమ్మిది సంవత్సరాలుగా కొంత మంది దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఇప్పటివరకు తొమ్మిది లక్షల ఖర్చు చేశామని డా. కొల్లూరి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి నిస్వార్థ సేవలను అందిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ను అభినందిస్తూ 9 సంవత్సరములుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు డా. కొల్లూరి.



## మాదకద్రవ్యాలు నివారిద్దాం మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 13:**

మాదకద్రవ్యాలను నివారించి మెరుగైన సమాజాన్ని నిర్మించాలని ఎస్ఐ రవీంద్ర అన్నారు. శుక్రవరంనాడు ఈగల్ సెల్ సభ్యులతో కలిసి డ్రగ్స్ వద్దు అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని దీనివలన ఎందరో యువత చెడు మార్గంలో నడుస్తున్నారన్నారు. వ్యసనాలకు అలవాటు పడి తల్లిదండ్రులను ఇబ్బందులు గురి చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న యువతకు మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా పోలీసు ఆధ్వర్యంలో ఈగల్ సేల్ సభ్యులు మాదకద్రవ్యాల నివారణపై కరపత్రాలు ముద్రించి ప్రజలలో అవగాహన కల్పించడం శుభ పరిణామం అన్నారు. పిల్లల పట్ల తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు వారి నడవడికను గమనించాలని చెడు మార్గంలో పయనిస్తున్న పిల్లలను, విద్యార్థులను మార్చవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఇన్చార్జి దుర్గాప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## వేటపాలెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్..

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 13**



వేటపాలెం నూతన ఎస్సైగా జనార్ధన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నల్లపాడు నుంచి వేటపాలెంకు బదిలీ. గతంలో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఈపురుపాలెం ఎస్సైగా పనిచేశారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై జనార్ధన్ తెలిపారు..

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసిర్ గారి ఆదేశాల మేరకు 8వ డివిజన్లో ఎల్బీనగర్ స్కూల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమం



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 13:**

విద్యార్థులందరికీ ప్రభుత్వం తరపున ఉచిత పుస్తకాలు అందజేయడం జరిగింది అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కింద సన్నబియ్యంతో భోజనం ఈరోజు నుంచి ప్రారంభం కావడం జరిగినది జాగర్లమూడి శ్రీనివాసరావు గారు, కార్పొరేటర్ ఇర్రి ధనలక్ష్మి గారు, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శీను నాయక్ గారు, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, జనసేన అధ్యక్షులు జడ సురేష్, టిడిపి,జనసేన ఇర్రి సాయి కూటమి నాయకులందరూ కూడా పాలుపంచుకోవడం జరిగింది.

## వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరణ

**వేటపాలెం, పెన్ పవర్ , జూన్ 13**



వేటపాలెం వ్యవసాయ శాఖ ఏవోగా సరిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరా ల నుండి బదిలీపై వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలలో అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎన్రోల్మెంట్ జరుగుతుందని ఆమె చెప్పారు. అలాగే రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని ఆమె తెలియజేశారు.

## నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేటపాలెం ,పెన్ పవర్,జూన్ 13**

వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ చేనేతపురి కాలనీలో వేటపాలెం ఎస్సై జనార్ధన్ శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ఫోన్లకు వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలను తెలియజేయవద్దని, కార్యక్రమాలను పోలీసులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## రైల్వే జోన్, స్టేషన్ కు మహర్దశ

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

## జగన్ వర్సెస్ లోకేశ్ సోషల్ మీడియా వార్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

## అమరావతిపై వైఖరి మారలేదా...



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# షర్మిళకు సొంత పార్టీలోనే సెగ

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్మలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నించకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.



# రైతుల అకౌంట్ లో ఏడు వేలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు.దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. %×ుజ, జీ×% సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.




# ప్లాట్లు, ప్లాట్లు కొనేవారికి జరాభద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా.. అయితే అలాంటి వారికో ముఖ్య గమనిక. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు ముఖ్య సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని ప్లాట్‌లు, అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ ఈ మేరకు కొనుగోలుదారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో నమోదు కాకుండా కస్టమర్ల నుంచి డిపాజిట్లు సేకరించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.కొన్నిచోట్ల ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్ల నుంచి డెవలపర్లు, బిల్డర్లు, ప్రమోటర్లు డిపాజిట్లు సేకరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అమోదం పొందకుండానే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎలాంటి బుకింగ్‌లు, ప్రకటనలు, మార్కెటింగ్ చేయకూడదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 ప్రకారం.. భారత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, పారదర్శకతను పెంచడానికి, కొనుగోలుదారుల హక్కులను రక్షించడానికి రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలను ఏర్పాటు చేసింది. బిల్డర్లు, డెవలపర్లు కొనుగోలుదారులను మోసం చేయకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయడమే రెరా ఉద్దేశం. అలాగే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్లాన్‌లు, అనుమతులు, టైమ్‌లైన్ వంటి సమాచారాన్ని కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచడం కూడా రెరా పని.అలాగే అన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరాలో నమోదు చేయడం తప్పనిసరి. దీని ద్వారా బిల్డర్లు, డెవలపర్లు చట్టవిరుద్ధంగా డిపాజిట్ల సేకరణ చేయకుండా.. మోసాలను నివారించడమే లక్ష్యంగా రెరా పనిచేస్తుంది.

అలాగే ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో ఆలస్యం అయినా, లేదంటే నాణ్యతాపరమైన సమస్యలు ఉన్నా, ఒప్పంద ఉల్లంఘనలపై కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇలాంటి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం రెరా ఉద్దేశం. అలాగే నియమ నిబంధనలను అమలు చేసి, విశ్వసనీయతను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రెరా చర్యలు తీసుకుంటూ ఉంటుంది.అలాగే కొనుగోలుదారులకు ప్రాజెక్టు వివరాలు, రిజిస్ట్రేషన్ స్థితి, చట్టపరమైన అనుమతుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తూ ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని నెలకొల్పడం, మార్కెట్‌లో విశ్వాసాన్ని పెంచడం రెరా ప్రధాన ఉద్దేశం.

ప్రాజెక్ట్‌ను RERAలో నమోదు చేయకముందే డిపాజిట్లు తీసుకోవడం పూర్తిగా నిషేధం. ఇదే తరహాలో ప్రమోషన్, ప్రకటనలు, బుకింగ్‌లు కూడా చట్టానికి వ్యతిరేకం." ం %ూ్రూ =జు=ూా% ఛైర్మన్, సురేష్ కుమార్

ఇదే కాకుండా, వినియోగదారుల ఫిర్యాదులను %=జు=ూా% స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది.
ఇలాంటి మోసాల నుంచి మీరు ఎలా కాపాడుకోగలరు?

1. RERA వెబ్‌సైట్ (https://www.rera.ap.gov.in) ద్వారా ప్రాజెక్ట్ RERA నంబర్, లైసెన్స్ వివరాలు చెక్ చేయండి.
2. "ప్రి-లాంచ్" పేరుతో అడిగే డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దు.
3. పత్రపూర్వక ఒప్పందాలు లేకుండా ఏ డాక్యుమెంట్‌పై సంతకం పెట్టవద్దు.
4. ఒకసారి డబ్బు ఇచ్చాక సమస్యలు వస్తే RERA అధికారికంగా ఫిర్యాదు చేయండి.

వినియోగదారులకు సూచన
మీ డబ్బు, మీ భవిష్యత్తు %–% అవి మీ చేతిలోనే ఉంటాయి. సొంతింటి కలను నెరవేర్చాలంటే కచ్చితంగా బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవాలి. నమ్మకమైన, RERAలో నమోదైన డెవలపర్లను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధర, ఫాన్సీ ప్రకటనలు, ప్రీ లాంచ్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకండి. అది మీ గడచిన శ్రమ ఫలితాన్ని పోగొట్టే ప్రమాదం కలిగించవచ్చు.కొత్త ఇంటి కలను నెరవేర్చాలంటే ముందు అడుగు సరైనదిగా ఉండాలి. RERA లాంటి చట్టాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లే నిర్ణయాలు చివరకు పశ్చాత్తాపానికి దారితీస్తాయి. కనుక, మీ ఇంటి కలకు భద్రత కలిగించేలా, చట్టబద్ధంగా ముందుకు సాగండి. ఎందుకంటే%ొ% చిన్న తప్పు%ొ% గొప్ప నష్టానికి దారి తీస్తుంది!

## ఆ ఇద్దరూ జట్టులో లేరు..ఇంగ్లాండ్‌పై ఇండియా చిత్తుగా

# ఓడిపోతుంది: ఇంగ్లీష్ మాజీ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు వారం రోజుల్లో ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. ఈ మెగా సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 5 మ్యాచ్ ల సిరీస్ లో భారత్ కనీసం పోటీ కూడా ఇవ్వలేదని జోస్యం చెప్పాడు. పనేసర్ మాట్లాడుతూ.. " విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడకపోవడం ఇంగ్లాండ్ కు కలిసి వస్తుంది. భారత జట్టుకు వీరి అనుభవం మిస్ అవుతుంది. ప్రస్తుతం ఉన్న జట్టుకు ప్రతిభ ఉన్న అనుభవం లేదు. అనుభవం లేకుండా ఆడితే ఏమవుతుంది..? ఇంగ్లాండ్ ఎలా ఆడుతుందో మాకు తెలుసు. ఈ సిరీస్ లో భారత జట్టు కుప్పకూలే అవకాశం ఉంది". అని పనేసర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా గిల్ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ అతనికి మద్దతుగా నిలిచాడు. " శుభమాన్ గిల్ మంచి కెప్టెన్ అవుతాడని నేను అనుకుంటున్నాను. అతను బాధ్యతతో బాగా బ్యాటింగ్ చేస్తాడని నేను అనుకుంటున్నాను" అని పనేసర్ అన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 35 యావరేజ్ తో 1,893 పరుగులు చేశాడు. 25 ఏళ్ల శుభమాన్ టెస్టుల్లో తొలిసారిగా భారత జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ జట్టును విజయవంతంగా నడిపించాడు.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**
1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్


## హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం.. WTC గెలవాలంటే సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ క్లైమాక్స్ కు వచ్చింది. సౌతాఫ్రికా ముందు ఆస్ట్రేలియా ఛాలెంజింగ్ టార్గెట్ సెట్ చేసింది. ఓవర్ నైట్ స్కోర్ 144/8 తో మూడో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. బౌలర్ల ఆధిపత్యం చూపిస్తున్న ఈ మ్యాచ్ లో సఫారీలు ఆసీస్ పేసర్లను తట్టుకొని టార్గెట్ ఛేజ్ చేయడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ రోజే మ్యాచ్ ఫలితం వచ్చినా ఆశ్చర్యం లేదు.

**హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం:**
8 వికెట్ల నష్టానికి 144 పరుగులతో మూడో రోజు ఆయను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ప్రారంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. 2 పరుగులు చేసిన లియాన్ కు రబడా ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనక్కి పంపాడు. ఇక ఆసీస్ ఇన్నింగ్స్ ముగుస్తుందనుకున్న సమయంలో చివరి వికెట్ కు స్టార్క్ (58), హేజల్ వుడ్ (17) అద్భుతంగా పోరాడారు. సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో ఆసీస్ ఆధిక్యం 275 పరుగులు దాటింది. స్టార్క్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని జట్టు టాప్ స్కోరర్ గా నిలిచాడు.
చివరి వికెట్ రూపంలో కంగారు పెడుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మార్క్రమ్ విడగొట్టాడు. 17 పరుగులు చేసిన హేజల్ వుడ్ మార్క్రం బౌలింగ్ లో ఔట్ కావడంతో వీరి భాగస్వామ్యానికి తెర పడింది. పదో వికెట్ కు స్టార్, హేజల్ వుడ్ జోడీ 135 బంతుల్లో 55 పరుగులు జోడించి జట్టుకు కీలక పరుగులు అందించారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబడా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి 3.. జాన్సెన్, ముల్డర్, మార్క్రం తలో వికెట్ తీసుకున్నారు.
తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా.. 43/4 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం రెండో రోజు ఆట కొనసాగించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 57.1 ఓవర్లలో 138 రన్స్‌కే కుప్పకూలింది. ఫలితంగా ఆసీస్‌కు 74 రన్స్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది

## గౌతమ్ గంభీర్ తల్లికి గుండెపోటు.. స్వదేశానికి టీమిండియా హెడ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇండియాకు పయనం అయ్యాడు. గంభీర్ తల్లి సీమా గుండెపోటుతో ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబంతో కలిసి ఉండటానికి భారత జట్టు ప్రధాన కోచ్ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇంగ్లీష్ జట్టుతో 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్ లో ఉన్న గంభీర్.. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఇండియాకు చేరుకున్నాడు. ఇంగ్లాండ్ టూర్ లో జరగబోయే 5మ్యాచ్ ల సిరీస్ కు ముందు గురువారం (జూన్ 12) కెంట్ లోని బెకెన్ హామ్ లో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో భారత జట్టుతో గంభీర్ లేడని పలు మీడియా సంస్థలు ధృవీకరించాయి.
ఇంగ్లాండ్‌తో భారత్ తమ తొలి టెస్టు జూన్ 20 న ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఆడనుంది. ఈ మ్యాచ్ కు జరగబోయే మూడు రోజుల ముందు అనగా.. మంగళవారం (జూన్ 17) గంభీర్ తిరిగి భారత శిబిరంలో చేరే అవకాశం ఉందని తెలుస్తుంది. దీంతో శుక్రవారం (జూన్ 13) కెంట్‌లో ప్రారంభమయ్యే భారత ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ చూడటానికి 43 ఏళ్ల గంభీర్ అందుబాటులో ఉండట్లేదు. బౌలింగ్ కోచ్ మోర్న్ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్‌చేట్ నాలుగు రోజుల పాటు జరగబోయే ఈ మ్యాచ్ కు అందుబాటులో ఉంటారు. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ళు ఎలా రాణిస్తారో గమనించి.. గంభీర్ యునైటెడ్ కింగ్‌డమ్‌కు తిరిగి వచ్చిన తర్వాత అతనికి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు.ఇండియా ఎ జట్టు తరపున ఆడుతున్న ఎనిమిది మంది సీనియర్ ఆటగాళ్లు ఇప్పటికే ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడారు. రెండ టెస్ట్ మ్యాచ్ లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ సిరీస్‌కు ముందు గంభీర్, కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తుది జట్టును అంచనా వేయడానికి ఈ మ్యాచ్ ఆటగాళ్లకు కీలకం కానుంది. కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్, యశస్వి జైస్వాల్ ఇంట్రా-స్క్వాడ్ గేమ్‌లో ఎక్కడ ఆడతారో ఇంకా తెలియలేదు.



భూల్ చుక్ మాఫ్ కోసం వామికా చేసిన మార్పు అభిమానులను ఆశ్చర్యపరిచింది





అంజలి గ్లామరస్ లుక్‌లో అబ్బురపరిచింది

# మగాళ్లు అలా చూడటం ఆస్వాదిస్తానంటోంది!

వివాహం పై ఎవరి అభిప్రాయం వారిది. ఇండస్ట్రీలో పెళ్లి చేసుకోని సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. పెళ్లికి చేసుకుని విడిపోయిన రాంగోపాల్ వర్మ, పెళ్లి చేసుకుని పెళ్లి చేసుకోవద్దని యువతకు సలహాలిచ్చే పూరి జగన్నాథ్ బ్యాచిలర్ లైఫ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటారు. కొన్నాళ్లు ఉండిపోయే జీవితానికి పెళ్లి అవసరం లేదని ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. ఇదే తరహాలో హరీష్ శంకర్ కూడా ఓ సందర్భంలో మాట్లాడారు.వీళ్ల వ్యాఖ్యల్ని సమర్థించిన వారు చాలా మంది ఉన్నారు. వీళ్లలో మహిళా సెలబ్రిటీలు మినహాయింపు కాదు. పెళ్లి లేకుండా ఉన్న నటీమణులు చాలా మంది ఉన్నారు.
అందులో బాలీవుడ్ నటి దివ్యా దత్ ఒకరు. ఇటీవలే ఆమె 40 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే ప్రశ్న ముందుకెళ్లింది. అందుకు ఆమె ఇలా స్పందించింది. మంచి వ్యక్తిదొరికితే వివాహం చేసుకోవడం మంచిదే.అదే పెళ్లి లేకపోతే జీవితం ఇంకా అందంగా ఉంటుందని నమ్ముతాను. అందుకే పెళ్లికంటే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మంచిదని చెబుతాను. నాపై చాలా మంది పురుషులు శ్రద్ధ పెడుతుంటారు. నన్ను తదేకంగా చూస్తుంటారు. నేను వాటిని ఆస్వాదిస్తాను. కానీ అక్కడ కరెక్ట్ అయితేనే రిలేషన్ ఉండాలి. ఒక వ్యక్తి మీ చేయి పట్టుకుని ఉంటాడని భావించాలి. నమ్మాలి.ఒకవేళ అలా జరగలేదంటే పరిస్థితి ఏంటి? అందుకే నా కోసం నేను ఉన్నా. నాతో ప్రయాణం చేసే సహచరుడిగా ఉండటానికే ఇష్టపడతా. అలా లేకపోయినా నేన సంతోషంగా ఉండగలను. నా ప్రాణ స్నేహితుడు అందంగా ఉండి ఎందుకు పెళ్లి చేసుకోలేదు? అంటే ఆ స్టేజ్ ఎప్పుడో దాటిపోయానని చెప్పా - అంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com